ఎంజీయూ ఉపకులపతిగా ఆచార్య అల్తాఫ్ హుస్సేన్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి నూతన ఉపకులపతిగా ఆచార్య అల్తాఫ్ హుస్సేన్‌ను నియమిస్తూ శుక్రవారం గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 9 విశ్వ విద్యాలయాలకు సైతం ఉప కులపతులను ప్రభుత్వం నియమించింది. ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ గతంలో జులై రెండు 2016 నుండి 29 జూన్ 2019 వరకు ఎంజీయూ ఉపకులపతిగా సేవలందించారు. ఎంజీయూ మొట్టమొదట న్యాక్ అక్రిడేషన్ కు నాయకత్వం వహించి 'బి' గ్రేడ్ సాధనకు కృషి చేశారు. వారి హయాంలో ఇంజనీరింగ్ కళాశాల, స్పోర్ట్స్ కాంప్లెక్స్, బాలురు, బాలికల అదనపు హాస్టల్స్, ఎగ్జామ్ బ్రాంచ్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. సుదీర్ఘ అనుభవం కలిగిన అల్తాఫ్ హుస్సేన్ నియామకం పట్ల అధికారులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నో పార్కింగ్ నందు నిలిపే వాహనాలకు చర్యలు తప్పవు

- ట్రాఫిక్ సీఐ రాజు



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ పట్టణంలోని క్లాక్‌టవర్, రామగిరి, ఓల్డ్‌సిటీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నో పార్కింగ్‌లో వాహనాలు నిలిపి,ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వాహనాలను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దాదాపు 50 వాహనాలను వెహికల్ లిఫ్టింగ్ (టొయింగ్ వెహికిల్)ద్వారా పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ట్రాఫిక్ సిఐ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు ఎక్కడబడితే అక్కడ నిలిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలను నో పార్కింగ్ నందు పార్క్ చేసిన, రాంగ్ రూట్ వెళ్లినా చర్యలు తప్పవని, కావున ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని సూచించారు.

ఇంకా ప్రారంభం కానీ..
ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- నల్లగొండలో పాక్షికంగా ప్రారంభం
- సూర్యాపేట, 60 కేంద్రాలు, యాదాద్రిలో ఏర్పాట్లకే పరిమితం
- ప్రయివేటు మిల్లులకు మొగ్గు చూపుతున్న రైతులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 871 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహకాలు చేసింది. అయినప్పటికీ నల్లగొండ మినహా సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో ఇంకా కొనుగోలు ప్రారంభం కాలేదు. వానాకాలం నుంచి సన్నాలకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన నేపథ్యంలో..ఆ దిశగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వరి ధాన్యంలో సన్న, దొడ్డు రకాలకు ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ద్వారా కొనుగోలు చేసేందుకు సన్నాహకాలు పూర్తి చేశారు. సన్నాలు, దొడ్లు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3లక్షలా3వేలా 927 ఎకరాల్లో సన్నాల ధాన్యం సాగవ్వగా, 8 లక్షలా48 వేలా 687 ఎకరాల్లో దొడ్డు రకం సాగైంది. ఇందుకనుగుణంగా ఉమ్మడి జిల్లాలో 871 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు. చేసేందుకు చేస్తున్నట్లు అధికారులు చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంకా పూర్తిగా కేంద్రాలు తెరుచుకోలేదు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మొత్తం 871 కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. నల్లగొండ 375, సూర్యాపేట 266,యాదాద్రి 290 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు ప్రకటించినప్పటికీ నల్లగొండ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు సగం వరకు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి.

నల్లగొండలో పాక్షికంగా ప్రారంభం.

రాష్ట్రంలోని మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఫొటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించినప్పటికీ. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పదేపదే అధికారులకు సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశిస్తున్నప్పటికీ చాలా మండలాల్లో సగం కేంద్రాలు మాత్రమే ప్రారంభమయ్యాయి. నిత్యం ఎక్కడో చోట వర్షం పడుతూనే ఉంది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి భద్రపరిచే పనిలో నిమగ్నమై ఉన్నారు.

సూర్యాపేట లో 60 ప్రారంభం, యాదాద్రి లో ఏర్పాట్లకి పరిమితం

సూర్యాపేట జిల్లాలో 266 కేంద్రాల గాను, కేవలం 60 కేంద్రాలు మాత్రమే ప్రారంభమయ్యాయి. భువనగిరి యాదాద్రి జిల్లాలో పూర్తిస్థాయిలో వరి కోతలు కాకపోయే సరికి ఇంకా ఆ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. భువనగిరి యాదాద్రి జిల్లాలో రామన్నపేట మండలంలో నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా నేడు ప్రారంభానికి సిద్ధం చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. మూసి పరివాహక ప్రాంతంలో ఆలస్యంగా నాట్లు జరగడంతో వరి కోతలు కూడా ఆలస్యం అవుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

రైతుకు మంచి ధర అందించడమే లక్ష్యం

- మద్దతు ధరతో సన్నాలు, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు
- జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- 7.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ధాన్యం పండించిన ప్రతి రైతుకి మంచి ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్లో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకు రైతులు ధాన్యాన్ని అమ్మాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో ధాన్యం సేకరణ జరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 375 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఇప్పటివరకు 185 కేంద్రాలను ప్రారంభించామని, ఒకటి, రెండు రోజుల్లో మిగిలినవి ప్రారంభిస్తామని తెలిపారు.గత సంవత్సరం వానాకాలం ధాన్యం కొనుగోలుకు అక్టోబర్ 18న మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా, ఈ సంవత్సరం అక్టోబర్ 5 ననే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ప్రత్యేకించి మిర్యాలగూడ ప్రాంతంలో(74) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సన్నధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ పొందవచ్చన్నారు. రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా తీసుకురావాలని, తేమ 17 శాతం కన్నా తక్కువగా ఉండాలని ,మట్టి పెల్లలు, రాళ్లు ఒక శాతం దాటవద్దని, తాలు మూడు శాతం దాటకూడదని, రంగు మారిన ధాన్యం ,మొలకెత్తినది 5 శాతం దాటకూడదని తెలిపారు.సందేహాల కోసం ప్రత్యేకంగా నల్గొండలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 9963407064 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని వెల్లడించారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఐకేపీ, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించిందన్నారు. తేమశాతం 17 కి మించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందన్నారు. తాను ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నానన్నారు. మిర్యాలగూడ ఏరియాలో నాలుగు ప్రధాన రహదారులుంటే నలుగురు వ్యవసాయ అధికారులను ఏర్పాటు చేసి రైతులకు ఎక్కడైనా సమస్యలు వస్తే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, తహసీల్దార్ హరిబాబు, పీఏసీఎస్ చైర్మెన్ రామకృష్ణ మార్కెట్ కార్యదర్శి మధుబాబు పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు: ఏఓ సందీప్

నవతెలంగాణ-పెద్దవూర

నకిలీ పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖ అధికారి సందీప్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పలు పర్టి లైజర్స్, పురుగుమందుల షాపులను, రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే పురుగు మందులు విక్రయించాలని తెలిపారు. ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు, మందులు విక్రయించినా రైతులకు బిల్లులు ఇవ్వాలని తెలిపారు. అధిక ధరకు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు.రైతులు కూడా విత్తనాలు,పురుగు మందులు తీసుకునే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన మందుల సంబంధించి దుకాణదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆంజనేయులు, మధుకర్, రాము పాల్గొన్నారు.

అడవిదేవులపలి : నకిలి పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి జి.సరిత అన్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పురుగు మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పురుగు మందుల నిల్వలు, బిల్లు పుస్తకాలు,రిజిస్టర్ లు తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం పురుగు మందులు క్రయ విక్రయాలు జరపాలని, రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని పురుగు మందుల దుకాణాదారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు పాటించనిచో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డుకు ఎంపికైన కోడి శ్రీనివాసులు



నవతెలంగాణ-చండూరు

గాంధీజీ ఫౌండేషన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 కు ఎంపికయ్యారు. ఆయన ఈ అవార్డును ఈ నెల 22వ తేదీ మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం నందు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, దయానందులు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రిటైర్డ్ జడ్జ్ చంద్రకుమార్, గోపిశెట్టి నిరంజన్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రాజనారాయణ్ లు పాల్గొంటాని తెలిపారు.

పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-త్రిపురారం

మండల పరిధిలోని బడాయి గడ్డ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రూ.500 రూపాయల బోనస్ కూడా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీ ఏ సీ ఎస్ చైర్మన్ జయరాం నాయక్, సీఈఓ నరసయ్య, వ్యవసాయ అధికారి పార్వతి చౌహన్, ఏఈఓ నాగరాజు, రెవెన్యూజూనియర్ అసిస్టెంట్ నరసింహపాల్గొన్నారు

పిడుగుపాటుతో నాలుగు మేకల మృతి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని అభంగాపురం గ్రామంలో శుక్రవారం పిడుగుపాటుతో మేకలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.శుక్రవారం కురిసిన అకాల వర్షానికి పిడుగుపాటుతో ప్రమాదవశాత్తు అభంగాపురం గ్రామానికి చెందిన బోయ మల్లయ్యకు సంబంధించిన నాలుగు మేకలు మృతి చెందాయి. వాటి విలువ సుమారు 40,000 ఉన్నట్టుగా బోయ మల్లయ్య తెలిపారు

రమణయ్య మృతి పట్ల నంద్యాల నరసింహారెడ్డి సంతాపం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ సభ్యులు, కేవీపీఎస్ మండల కార్యదర్శి గంటకంపు రమణయ్య అనారోగ్యంతో గంగాన్నపాలెం గ్రామంలో గురువారం రాత్రి మరణించారు. రమణయ్య మృతికి నల్లగొండ మాజీ శాసనసభ్యులు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నంద్యాల నరసింహారెడ్డి శుక్రవారం ప్రకటనలో సంతాపం తెలిపారు. రమణయ్య మృతి సీపీఐ(ఎం)కి, కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు.. రమణయ్య విద్యార్థి, యువజన, కేవీపీఎస్ రంగాలలో పనిచేశారని, కేవీపీఎస్ మండల బాధ్యులుగా పార్టీ మండల కమిటీ సభ్యులుగా ప్రస్తుతం పని చేస్తున్నారని పేర్కొన్నారు.

కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడీ సర్కార్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు ప్రజల సంపదను మోడీ ప్రభుత్వం దోచి పెడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు. ఆ పార్టీ మండల కమిటీ రివ్యూ సమావేశం శుక్రవారం జప్తి వీరప్ప గూడెం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకు తెచ్చి జన్ దన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.నల్లధనం రాకపోగా ప్రభుత్వ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక, చేతినిండా పనులు దొరకక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలని భారత రాజ్యాంగం స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించ కుండా యువతను, గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తూ జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, సీనియర్ నాయకులు పగిడోజు రామూర్తి, నాయకులు పిల్లుట్ల సైదులు, కందుకూరు రమేష్, ఉన్నం వెంకటేశ్వర్లు, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవిందరెడ్డి, కన్నెకంటి రామకృష్ణ, చౌగాని వెంకన్న, వేణుధర్ రెడ్డి, చానగని సైదమ్మ, బాబు, నాగేశ్వర్‌రావు, మంగ,నాగరాజు, నాగయ్య పాల్గొన్నారు.

రూ.2400 ధర తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్‌రావు



నవతెలంగాణ-వేములపల్లి

రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని రూ.2400కు తగ్గకుండా కొనుగోలు చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం సమీపంలో గల మహాతేజా, లక్ష్మీ రైస్ ఇండస్ట్రీస్‌లో ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మిల్లు వద్దకు రైతులు తరలించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వర్షాభావ పరిస్థితులను అడ్డుగా పెట్టుకొని ఇష్టం వచ్చినట్లుగా కొనుగోలు చేసినట్లయితే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో రైతు సంఘం నాయకులు, మిల్లర్లతో, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించామని ఇప్పటికే 1085 కేంద్రాలను ప్రారంభించామన్నారు. శుక్రవారం మరో 50 కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు 7000 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేశామని , కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకునేందుకు ముందుకు రాకపోవడంతో గోదాములను అద్దెకు తీసుకొని ధాన్యాన్ని అక్కడికి తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యం విషయంలో రూ. 500 బోనస్ ప్రకటించినందున రైతులు 17శాతం తేమతో నాణ్యమైన ధాన్యాన్ని తరలించి గరిష్ట మద్దతు ధర 2320 తో కలిపి రూ. 2820ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కోటేశ్వరి, ఎంపీడీవో శారదాదేవి, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మిల్లర్లు బండారు కుశలయ్య పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నకిరేకల్ శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక జన్మదిన వేడుకలను నిర్వహించారు. అక్టోబర్ మాసంలో జన్మించిన సర్వీస్ పెన్షనర్స్ ఎం.మల్లయ్య, పాండురంగయ్య, సత్యనారాయణ, వెంకటయ్య, రంగయ్య, ప్రేమయ్య, నాగయ్య, ఆంజనేయులు, వడ్లకొండ సైదులును శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కాగా భవన నిర్వహణకు కే. పుల్లారెడ్డి-భాయమ్మలు రూ.5 వేల116లు ప్రకటించినట్లు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కె.పాపిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వంటల రామలింగం, కందుల సోమయ్య, కె. భిక్షం రెడ్డి, బి.లింగయ్య, పోతుల రామచంద్రయ్య యాదవరెడ్డి, ప్రభాకర్, చిక్కు రవీందర్, పోతుల వెంకటనారాయణ, వీరమల్ల రవీందర్, లచ్చయ్య, జంగయ్య, శివకోటి పాల్గొన్నారు.

భూ సర్వే ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా శుక్రవారం నేతాపురం గ్రామ శివారులో గట్టుమీద తండా, ఎల్లాపురం గ్రామ శివారులో సుంకిశాల తండాలలో కొనసాగుతున్న భూ సర్వేలను జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలు నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం లో ముంపుకు గురైన గ్రామాలని అన్నారు. ఈ గ్రామాలలో రైతులకు1975లో డీ ఫారమ్స్ ఇచ్చారని అన్నారు. వాటి ద్వారా రైతులు కాస్తు కబ్జాలో ఉన్న ప్రకారంగా ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని సర్వేయర్ లకు సూచించారు. అదేవిధంగా గట్టుమీద తండా గిరిజన రైతులకు 223 ఎకరాలు, సుంకిశాల తండా రైతులకు 190ఎకరాలు డి ఫామ్ పట్టాలు ఇచ్చారనిన్నారు.పైలెట్ ప్రాజెక్టులో భాగంగా అన్ని గ్రామ శివారులో పెండింగ్ లో ఉన్న సర్వే నెంబర్లు కూడా త్వరలోనే సర్వే చేయాలన్నారు. ఫారెస్ట్ భూములకు వాటి హద్దులు ప్రకారంగా జాయింట్ అటవీ, రెవెన్యూ సర్వే కూడా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాస్,డిఐ లు రమణయ్య,రమాకాంత్ రెడ్డి, శ్రీను, ఆర్ ఐ లు సందీప్, కృష్ణయ్య, సర్వేయర్లు విజయ్, లక్ష్మణ్, ఖదీర్, స్వప్న,వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ యువ నాయకులు మేరావత్ మునినాయక్, రామకృష్ణ నాయక్, శంకర్ నాయక్, సేవా నాయక్, జబ్బార్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికల విధానాన్ని దేశ ప్రజలు వ్యతిరేకించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



నవతెలంగాణ-డిండి

జమిలీ ఎన్నికలను, నిర్వహించాలనే ఆలోచనను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం డిండి మండలంలోని చెరుకుపల్లి, ఎర్రారం గ్రామాలలో జరిగిన సీపీఐ(ఎం) శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానముతో కేంద్రంలోని మోడీ జమిలీ ఎన్నికల నమూనాలు అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం సమైక్య విధానాలు దెబ్బతింటాయని తెలిపారు. రాజ్యాంగం మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని అయినప్పటికీ నరేంద్ర మోడీ 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఈ ఆలోచనలో ముందుకు తీయడమే కాక జమీలి ఎన్నికలనేవి ఇక ఏమాత్రం కాదని అవి దేశానికి అత్యంత ఆవశ్యకమైనవని 2020లో ప్రకటించారన్నారు. వాస్తవంగా పార్లమెంటు ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి కుదించబడేందుకు దారితీస్తుందన్నారు. లోకసభ శాసనసభలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగంలోని అనేక అంశాలను సవరించాల్సి ఉంటుందని, అధికరణ 172 అధికరణ 356 రాజ్యాంగ యంత్ర వైఫల్యమని ఇదేకాక ప్రజా ప్రాథమిక చట్టం మరియు ఇతర నిబంధనలను కూడా సవరణ చేయవలసి వస్తుందనితెలిపారు. ప్రజాస్వామ్యం సమైక్య విధానాన్ని కోరుకునే పార్టీలన్నీ దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఉందన్నారు. ఆలేటి లాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య, నాయకులు ఎండి జాంగీర్, మారయ్య, ఆశయ్య, ఎం వెంకటయ్య, రాములు, జంగయ్య, అంజయ్య, ముత్యాలు, వెంకటేష్, యాదయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో రెండవ యూనిట్లో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

- మెయిన్ పవర్ హౌస్ లో రెండవ యూనిట్లో ఏడాదిగా సాంకేతిక లోపం
- సాగర్ లో నీళ్లు ఉన్న పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేపట్టలేని పరిస్థితి
- ఎట్టకేలకు మరమ్మతులు ప్రారంభం



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ జలాశయంలో పూర్తిస్థాయి లో నీరు నిల్వ ఉన్న జలాశయానికి అనుబంధంగా ఉన్న ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి చేయలేని పరిస్థితి దాపురించింది. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో మొత్తం 8 యూనిట్లు ఉండగా మొదటి యూనిట్ భారతీయ సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేశారు. మిగతా 7 యూనిట్లు హిటాచి కంపెనీ జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేశారు. గతేడాది నవంబర్ మాసంలో జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన యూనిట్లో సాంకేతిక లోపం ఏర్పడిన కారణంగా విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. జెన్కో ఇంజనీర్లు సాంకేతిక లోపం గుర్తించిన కూడా జపాన్ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన టర్బన్ కావడంతో ఏర్పడిన లోపాన్ని సరి చేయలేకపోయారు. గత సంవత్సరం సాగర్ జలాశయానికి పూర్తిస్థాయిలో నీరు చేరుకోకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో విద్యుత్ పత్తిని చేపట్టే అవకాశం లేకుండా పోయింది. ఈ సంవత్సరం సాగర్ జలాశయానికి పూర్తిస్థాయిలో నీటిమట్టం చేరుకోవడంతో ప్రధాన జల విద్యుత్ కేంద్రంలోని రెండవ యూనిట్ తప్ప మిగతా ఏడు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని రెండున్నర నెలలుగా ఉత్పత్తి చేయుచున్నారు. ఏడాది క్రితం రెండవ యూనిట్లో తలెత్తిన సాంకేతిక లోపం పరిష్కరించడంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం కారణంగా జూలై మూడో వారంలోనే సాగర్ జలాశయానికి నీటి రాక ప్రారంభమైన రెండవ యూనిట్లో విద్యుత్ ఉత్పత్తి చేపట్టలేని పరిస్థితి కలిగింది. ఆగస్టు లో జన్కో సిఎండి రోనాల్డ్ రోస్ ప్రధాన జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించి రెండవ యూనిట్లో మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చినా కూడా అధికారులు స్పందించకపోవడం గమనార్హం. దీంతో రెండున్నర నెలలుగా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఏడు యూనిట్లలో ఉత్పత్తి జరుగుతున్న రెండో యూనిట్లో మాత్రం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఒక్కొక్క యూనిట్ లో 100 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉండగా రెండవ యూనిట్లో సాంకేతిక లోపం సరిచేయని కారణంగా సుమారు 7500 మెగావాట్ల కరెంటు ఉత్పత్తిని సాగర్లోని ప్రధాన జిల్లా విద్యుత్ కేంద్రం కోల్పోయింది. సాంకేతిక లోపం ఏర్పడిన యూనిట్ లో టర్బన్ కు సంబంధించి రోటర్ స్పైడర్ జపాన్ దేశ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడడంతో మరమ్మతులకు గురైనప్పుడు జపాన్ నుండి సంబంధిత నిపుణులు, టర్బన్ కు సంబంధించిన పరికరాలు జపాన్ దేశం నుండి తీసుకురావాల్సి ఉండగా ఈ విషయంలో జాప్యం అవుతున్నట్టుగా తెలుస్తుంది.

ఎట్టకేలకు ప్రారంభమైన టర్బన్ మరమ్మతుల ప్రక్రియ...

నాగార్జునసాగర్ లోని ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో రెండవ యూనిట్లో తలెత్తిన సాంకేతిక లోపాన్ని సరి చేయటానికి శుక్రవారం జపాన్ దేశపు టర్బన్ ఇంజనీరింగ్ నిపుణులు సాగర్ కి చేరుకున్నారు. కాగా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో సాంకేతిక లోపం గలెత్తిన టర్బన్ లో లోపం సరిచేయడానికి మరమ్మతుల ప్రక్రియ ప్రారంభించినట్లుగా తెలుస్తుంది. అయితే ప్రధాన జల విద్యుత్ కేంద్రంలోని టర్బన్ మరమత్తు విషయాలను సంబంధిత జెన్కో అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు.

విద్యార్థులు ఉన్నతస్థానానికి ఎదగాలి

నవతెలంగాణ-చిలుకూరు



పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ మొలుగూరినాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఫోర్త్‌క్లాస్ కోదాడ యూనియన్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న పాఠశాల పూర్వ విద్యార్థులు ఉచితంగా బహుకరించిన టై బెల్ట్ ఐడెంటి కార్డులు పంపిణీ చేశారు.అనంతరం పిల్లుట్ల వెంకన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లు రాంరెడ్డి, ఆపాఠశాల చైర్మెన్ మైలార్‌శెట్టి నాగమణి, గ్రామపెద్దలు ఎల్లమందయ్య గట్టు వీరయ్య దుస్స వెంకట రామనర్సయ్య, సారెడ్డి భిక్షంరెడ్డి, దుస్సా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-చివ్వెంల



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఐలాపురం, సూర్యానాయక్ తండా, అక్కల దేవి గూడెం గ్రామాల్లో శుక్రవారం సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ లభిస్తుందని చెప్పారు. రైస్ మిల్లులో ధాన్యం విక్రయిస్తే బోనస్ వర్తించదని వెల్లడించారు. ధాన్యం అరబెట్టి మ్యాచయర్ 17 శాతం వచ్చాక కాంటాలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీఎం సైదయ్య సీసీలు వెంకన్న, ఉపేందర్, ఐకేపీ నిర్వాహకులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవో లు, రైతులు పాల్గొన్నారు.

పెద్దగట్టు చైర్మెన్ గిరి కోసం 25 మంది దరఖాస్తులు

- స్క్రూట్నీ అనంతరం రేసులో పది మంది ఆశావహులు
- దరఖాస్తు దారులపై విచారణ
- దామన్న ఆశీస్సులు ఎవరికో

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో అతి పెద్ద జాతరగా పేరుగాంచిన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు దేవాలయం పాలకవర్గ చైర్మన్ పదవికోసం ఆశావాహులు భారీ ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. చైర్మెన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరిగే పెద్దగట్టు జాతర ఎంతో వైభవంగా నిర్వహించబడుతుంది. ఇది తెలంగాణలో రెండవ అతి పెద్ద జాతరగా గుర్తింపు పొందింది. లక్షలాది మంది భక్తులు లింగమంతుల స్వామి జాతరకు విచ్చేస్తారు.ఈ జాతర రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత గల కార్యంగా మారింది. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్, నల్లగొండ దేవాదాయ శాఖల నుండి జిల్లాలోని పలు దేవాలయాలకు పాలకవర్గ నియామకం కోసం దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడిన విషయం విధితమే. జిల్లా కేంద్రానికి సమీపంలో గల శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు చైర్మెన్ పదవి కోసం యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు పోటీ పడుతున్నారు. చైర్మెన్ పదవికి ఉన్న ప్రత్యేకతలో భక్తులకి సేవ చేసేందుకు ఉన్న అవకాశంతో పాటు ప్రాంతీయ రాజకీయాల్లో పాత్ర పెంచుకోవడం వంటి అంశాలు ఈ పోటీలో కీలకంగా ఉన్నాయి. కమిటీ చైర్మెన్ పదవి సాధించడం వలన నాయకుడికి స్థానికంగా ఎక్కువ గౌరవం ,ప్రజలలో మెరుగైన గుర్తింపు లభిస్తుంది. కాంగ్రెస్ లో ఈ పదవిని పొందాలని ప్రయత్నించే నేతలలో పలువురు సీనియర్ నాయకులు, యువ నాయకులు ఉన్నారు. ప్రతి ఒక్కరూ తమ తగిన శక్తి సామర్థ్యాలతో పార్టీ సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శించాలని భావిస్తున్నారు.ఈ క్రమంలో చైర్మన్ గిరి కోసం పార్టీలో దాదాపుగా 25 మంది వరకు దరఖాస్తులు పెట్టుకున్నారు. దరఖాస్తులు ఎక్కువగా రావడంతో దేవాదాయశాఖ అధికారులు వీటిని క్షుణ్ణంగా పరిశీలించి స్క్రూట్నీ చేసి పదిమంది ని ఫైనల్ చేశారు. వీరిలో పోలేబోయిన నరేష్ పిళ్ళై,పోలేబోయిన నర్సయ్య యాదవ్,కోడి శివ,కోడి సైదులు యాదవ్,మెంతన బోయిన లింగస్వామి, కోడి సత్యనారాయణ,మెడబోయిన చిన్న మల్లయ్య, మెడబోయిన వెంకన్న,కాసా శ్రీనివాస్,వసంత సత్యనారాయణ పిళ్ళై తదితరులు వున్నారు. వీరిపై ఏమైనా కేసులు ఉన్నాయో లేదో తెలపాలని కోరుతూ ఎండోమెంట్ శాఖ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్ కు లేఖ పంపారు. వీరిలో మూడు సార్లు కౌన్సిలర్లుగా పోటీ చేసిన నరేష్‌కు ఆనాడు బీఆర్ఎస్‌లో చేరమని పలు రకాల ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్ పార్టీని వీడకుండా దామన్న వెంటే నమ్మకస్తుడిగా ఉంటున్నాడు. గతంలో ఈయన తండ్రి మదన్ మోహన్ పిల్లే గట్టు చైర్మన్ గా పని చేశారు. అదే విధంగా నరేష్ తల్లి రమణ కౌన్సిలర్ గా పని చేశారు.కాగా చైర్మెన్ పదవి పై ఆయన గంపెడు ఆశలు పెట్టుకున్నాడు. అదేవిధంగా సామాజిక,రాజకీయ పరంగా సీనియర్ నాయకుడు అయిన పోలేబోయిన నర్సయ్య యాదవ్ దామన్న పై ఆశలు పెట్టుకున్నారు.మొదటి నుండి దామన్న వెంట నడుస్తున్న 25 వ వార్డు పార్టీ ఇన్‌చార్జి కోడి శివ చైర్మెన్ పదవి కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. కులస్థుల మద్దతుతో చైర్మెన్ పదవి కోసం కోడి సైదులు అధినాయకత్వం వద్ద ప్రయత్నం చేస్తున్నారు. జాతర ప్రారంభానికి ముందు కోడి వంశీయులు తొలిబొట్టు పెట్టడంతో పాటు మకరతోరణం సమర్పణతో జాతర ప్రారంభం అవుతుందని అందుకే చైర్మెన్ పదవి కోడి వంశీయులు కు ఇవ్వాలని పలువురు దామోదర్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నారు.మొదటి నుంచి పార్టీలో పనిచేస్తున్న తమకు అవకాశం ఇవ్వాలని పలువురు ఆశావహులు తమ గాడ్ ఫాదర్ ల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐదు రోజుల పాటు జరిగే జాతర నిర్వహణ కు గాను ప్రతి సారి కూడా ప్రభుత్వం ఆరు నెలల ముందుగానే కమిటీని ఎంపిక చేస్తుంది. ఈ కమిటీ దేవాలయ అభివృద్ధితో పాటు జాతర నిర్వహణ మహోత్సవం ఏర్పాట్లను పర్యవేక్షిస్తుంది.ఇందులో భాగంగానే వచ్చే డిశంబర్ నెలలో జాతర కు సంబంధించిన వేలం పాటలు నిర్వహిస్తారు.అనంతరం దిష్టి పూజ జరిపి ఫిబ్రవరి నెలలో జాతర నిర్వహించనున్నారు.ఈ రకంగా కమిటీ పర్యవేక్షణలో జాతర జరగడం ఆనవాయితీగా వస్తుంది.ఇప్పటికే ఈ పదవి కోసం పార్టీలో ఎందరో ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే పదవుల భర్తీ ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. మొత్తంగా పెద్దగట్టు జాతర చైర్మెన్ పదవి కోసం నెలకొన్న పోటీ స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర అంశంగా మారింది.చివరికి దామన్న ఆశీస్సులు ఎవరికి లభిస్తాయో వేచిచూడాలి.

కమ్యూనిస్టులు బలహీనపడితే దేశానికి, ప్రజలకు నష్టం

- సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి



దేశంలో కమ్యూనిస్టులు బలహీనపడితే నష్టమని మాజీ శాసనసభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని భీమ్లాతండాలో నిర్వహించిన పార్టీ మండల 8వ సభలో పాల్గొని మాట్లాడారు. దేశంలో స్వాతంత్ర్య పోరాటకాలంలో దేశసమగ్రత కోసం, సార్వభౌమాది కోరకు సాగిన పోరాటంలో కమ్యూనిస్టులు ముందున్నారన్నారు. అన్ని వర్గాలప్రజల సమస్యలపై సాగుతున్న పోరాటంలో ముం దుండి ప్రభుత్వాలను నిలదీస్తుంది కమ్యూ నిస్టులేనన్నారు. నేడు దేశంలో మోడీ పాలనలో మతతత్వం పెచ్చు రిల్లుతుందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని, వీటన్నంటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది కమ్యూ నిస్టులేనని తెలిపారు. మోడీ పాలనలో దేశసంపదను మొత్తం కార్పొరేట్ శక్తులకు హోల్‌సేల్‌గా అమ్మేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలనుఅడ్డూఅదుపూ లేకుండా పెంచు తున్నారన్నారు. మరోవైపు రూ.లక్షల కోట్ల అప్పులు చేస్తూ న్నారని తెలిపారు. ప్రజల మధ్య ఐక్యత లేకుండా మత విద్వే షాలు రెచ్చగొడుతున్నారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం చేతకాక ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచుతూ కాలం గడు పుతున్నారని విమర్శించారు. రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ అచ్చాదిన్ అంటూ సచ్చాదిన్ తీసుకొచ్చారన్నారు. ఒకే ఎన్నిక, ఒకే భాష,ఒకే మతం ఉండాలని ఆర్ఎస్ఎస్ మత ఎజెండాను అమలు చేస్తూ దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నంచేసి దేశాన్నే దెబ్బతీస్తు న్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీల జాప్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.శాగంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు,పారేపల్లి శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, కందగట్ల అనంతప్రకాష్, పల్లెవెంకటరెడ్డి, వట్టేపు సైదులు, మండల కార్యదర్శి మాలత్‌బాలనాయక్, మండల కమిటీ సభ్యులు తిరుపతయ్య, రన్‌మియా, హర్యానాయక్, రాము,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

45 రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ గృహాల్లో అన్ని పనులు పూర్తి చేయాలి

- కేసారం ఫేస్ 2 ఇందిరమ్మ కాలనీ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట



45 రోజులలో డబుల్ బెడ్ రూమ్ గృహాలలో అన్ని పనులు పూర్తి చేసి లబ్దిదారులకి పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఇందిరమ్మ ఫేజ్ 2 డబుల్ బెడ్ రూమ్ గృహాల సముదాయాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయం లోని అన్ని గృహాలకు కరెంట్, నీటి వసతి లాంటి అన్ని మౌళిక వసతులు పూర్తి చేయాలని అధికారులకి సూచించారు. వాటర్ సంప్, సెప్టిక్ ట్యాంక్ పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని పేర్కొన్నారు.

విద్య తోనే సమాజంలో గుర్తింపు.....

విద్యతోనే సమాజం లో గుర్తింపు వస్తుందని కలెక్టర్ అన్నారు. మండలంలోని తాళ్ల ఖమ్మంపహాడ్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకి అర్థమయ్యేలా విద్య బోధన చేయాలని,ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు.తదుపరి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ని, విద్యార్థుల హాజరు రిజిస్టర్ ని, వాటర్ ప్లాంట్ ని పరిశీలించారు. అలాగే 7,8,10 తరగతి గదులలోకి వెళ్ళి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్ & బి డి ఈ పవన్ కుమార్, ఆర్ ఐ శ్రీధర్, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు చాంప్ల, ఉపాధ్యాయులు స్వరూప రాణి,బిబి నాంచారి, సంతోషిదేవి తదితరులు పాల్గొన్నారు.

పూలమ్మ ఆశయాలను సాధించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల



అవకాశవాద రాజకీయాల కోసం పార్టీలు మారుతూ పూటకో జెండా మారుస్తున్న నేటి కాలంలో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ కోసం అహర్నిశలు పని చేసిన కుటుంబం బద్దం సోమిరెడ్డి ,పూలమ్మల కుటుంబమని వారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గోరంట్లలో ఆ పార్టీ మండల నాయకులు పోలోజు సైదులు అధ్యక్షతన జరిగిన బద్దం పూలమ్మ సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ గోరంట్ల గ్రామంలోపార్టీ సిద్ధాంతం కోసం కంకణ బద్దులై అభివృద్ధి చేయడంలో బద్దం సోమిరెడ్డి, పూలమ్మల కుటుంబం చేసిన త్యాగం మరువలేనిదన్నారు. అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం కోసం అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేయాలని అప్పుడే అమరవీరులకు నిజమైన జోహార్లు అర్పించిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ మాజీ జెడ్పిటిసి మొరగుండ్ల లక్ష్మయ్య పెరుమాళ్ళ మోష,రాజారాం గ్రామ శాఖ కార్యదర్శి కన్నె వీరన్న గోరంట్ల మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత గ్రామ శాఖ నాయకులు తాటిపాముల ధనమ్మ పులుసు లింగయ్య, తాళ్లపల్లి చంద్రయ్య,గంధసిరి ఎల్లయ్య, రాసమల్ల ఆశాలు, మెరుగు దేవయ్య, నరసయ్య, వెంకన్న దీకొండ సోమయ్య, దీకొండ వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

రైతులను వణికిస్తున్న అకాల వర్షాలు

- గాలి వానలకు నేలవాలుతున్న పంటలు
- దిగుబడులు తగ్గే అవకాశం
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మునగాల



అకాల వర్షాలు రైతులను వణికి స్తున్నాయి.తీరా వరిపంటలు కోతకు వచ్చే దశలో వర్షాలు కురవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఆలస్యంగా మొదలైన వర్షాలు ఇప్పటికి అదే మోతాదులో కురుస్తున్నాయి. ఈ ఏడు కరువు తప్పదనుకున్న రైతులకు వానలు వెంటాడుతున్నాయి. ఆగస్టు మూడవ వారం నుంచి ప్రారంభమైన వర్షాలు ఆగకుండా పడుతున్నాయి. ఆగస్టు 31న 181.7మి.మి.భారీ వర్షపాతం నమోదుకావడంతో చెరువులు పూర్తి స్థాయిలో నిండిపోయాయి. భూగర్భజలాలు పెరిగాయి. చెరువులు, కుంటలు,బోర్లు, బావుల కింద విస్తారంగా వరిపంటలు సాగు చే శారు.అన్ని రకాల పెట్టుబడులు పెట్టారు.ఆలస్యంగా నాటిన పొలాలు పొట్టదశలో వుండగా ముందస్తుగా నాటిన మాగాణులు కోత కు వచ్చాయి. మరికొన్ని పంటలు మరో 15రోజుల్లో కోతలకు వచ్చే అవకాశం వుంది. ఇలాంటి తరుణంలో వర్షాలు రోజు విడిచి రోజు కురుస్తుండడంతో రైతులు దిగు లు చెందుతున్నారు. ఈదురు గాలులకు వరి చేలు నేల వాలుతున్నాయని రైతులు తెలుతున్నారు.ఇప్పటికే పద్మ వంటి కొన్ని రకాల వరి పంటలు నేల మీద పడిపోయాయి. దీంతో పంటల దిగుబడులు తగ్గిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలకు వరిపంటలు బాగా పెరిగి పోయాయి. కాతకొచ్చిన పంటలు గాలి వానలకు తట్టుకోలేక దెబ్బతింటున్నాయని రైతులు మొత్తు కుంటున్నారు. నాగార్జునసాగర్ ఎడ మ కాల్వ కింద సాగు చేసిన పంటలు నవంబరు మొదటి వారంలో కోతలకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటి నుంచి నవంబరు నెలాఖరు వరకు వర్షాలు వెనుక పట్టు పడితేనే పంటలు బయట పడే చాన్స్ వుందని రైతులు తెలుపు తున్నారు. అయితే మాటిమాటికీ బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడడం, దీనికి తోడు రుతు పవనాలు చురుకుగా కదలడంతో నిత్యం వర్షాలు ముంచె త్తుతున్నాయి. ఈ వానాకాలంలో మండలంలోని ఆయకట్టు కింద,నాలుగు ఎత్తి పోతుల పథకాల కింద, బావులు బోర్లు చెరువుల కింద, సుమారు 10వేల ఎకరాల్లో రైతులు వరి పంటలను సాగు చేశారు.ఏ మాత్రం వానలు వచ్చినా నోటికాడికి వచ్చిన పంటలు నేలపాలవుతాయని రైతులు బెంగ పడుతున్నారు.అక్టోబరు నెలలో కూడా అల్పపీడనాలు ఏర్పడే అవకాశం వుందనే ఐఎండీ హెచ్చరికల నేప థ్యంలో రైతులు మరింత కలవరపడుతున్నారు.నవంబర్ నెలాఖ రు వరకు వర్షాలు కురవకపోతే సాగు చేసిన వరి పంటలు చేతి దక్కుతాయని రైతులు తెలుపుతున్నారు.

ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

నవతెలంగాణ-సూర్యాపేట



ఈనెల 21,22,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు లైంగికదాడులు, హత్యలు పెరిగాయని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మతోన్మాదంతో మహిళలు తినే ఆహారం మీద,కట్టుకునే బట్టల మీద,ఆచార వ్యవహారాల మీద ఆంక్షలు విధిస్తూ బానిసలుగా చూస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారిక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పేద మహిళలందరికీ నెలకు రూ.2500 ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిందని, అధికారంలోకొచ్చి పది నెలలు అవుతున్న ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఈ నెల 21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాదిమంది మహిళలతో భారీ ప్రదర్శన, బహిరంగ నిర్వహిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభకు ఆల్ ఇండియా ఐద్వా జాతీయ నాయకురాలు మాజీ ఎంపీ బృందాకరత్ హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, జిల్లా కోశాధికారి మేకన బోయిన సైదమ్మ జిల్లా ఆఫీస్ బేరర్స్ సురభి లక్ష్మి,త్రివేణి, ఖాజాబీ, జిల్లా కమిటీ సభ్యురాలు పిండిగా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆకు ఎండుతెగులు నివారణా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు నివారణా చర్యలు చేపట్టాలని కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్, సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ అన్నారు.మండలంలోని ధర్మాపురం గ్రామంలో మండల వ్యవసాయఅధికారి బాణోతు అనిల్‌కుమార్‌తో కలిసిశుక్రవారం వరిపంటను సందర్శించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అలాగే వాతావరణ మార్పులు చోటు జరుగుతుండడంతో బ్యాక్టీ రియా ఆకు ఎండుతెగులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. దీంతో దిగుబడులు తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు చీడ, పీడల నివారణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు. ప్రస్తుతం వరి పంట గింజ పాలు పోసుకునే, గింజ గట్టిపడే దశలో ఉందన్నారు. ఎండాకు తెగులు నివారణకు స్ట్రెప్టోమైసిన్ లేదా ప్లాంటమైసిన్ లేదా అగ్రోమైసిన్ 80 గ్రా/ ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. నత్రజని ఎరువులను మోతాదు తగ్గించే వాడుకోవాలని సూచించారు. సుడి దోమ నివారణకు ఆశించిన పంటను ఎండబెట్టి ఎకరానికి వేప నూనె 1 లీటరు ఫైమెట్రోజైన్ 120గ్రా ఒక ఎకరానికి లేదా ఎతిప్రోల్‌ం పైమెట్రోజైన్ 170గ్రా ఒక ఎకరానికి లేదా ట్రైఫ్లుమేజోపైరిం 94 మి.లీ ఒక ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బద్రు, కనకయ్య, నాగు, ప్రతాప్‌రెడ్డి, సూర్యానారాయణ, తదితరులు పాల్గొన్నారు.

22న సీపీఐ(ఎం) పట్టణ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 22న దిర్శించర్ల గ్రామంలో జరిగే సీపీఐ(ఎం) పట్టణ మహాసభ ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ కోరారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయం అరిబండి భవన్‌లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రానున్న కాలంలో పార్టీ అభివృద్ధి కోసం, భవిష్యత్తు ఉద్యమ నిర్మాణం కోసం నిర్ణయాలు చేయాలని, పార్టీ నిర్మాణ కర్తవ్యాలను అమలు చేయాలన్నారు. రానున్న కాలంలో నేరేడుచర్ల పట్టణంలో ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, దీనికి ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, ఎస్కే ఆఫీస్, గుర్రం ధనమూర్తి, కృష్ణవేణి, పాతూరి శ్రీనివాసరావు, సట్టు శ్రీను, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్‌కలెక్టర్ బీఎస్.లత కోరారు. శుక్రవారం పట్టణ పరిధిలోని బాలాజీ నగర్‌లో ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద, మండల పరిధిలోని గుడిబండ గ్రామ శివారులో పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టోకెన్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు తేమశాతం చూసుకొని ఆరబెట్టి తీసుకురావాలన్నారు. రిజిస్టర్లను మెయింటన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కా ర్యక్రమంలో ఆర్డీవో సూర్యనా రాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, మండల వ్యవసాయ అధికారిణి రజిని, వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు గోబ్రా, గుండపునేని ప్రభాకర్, పార్వతి, కమతం వెంకటయ్య, కౌన్సిలర్లు కైలా స్వామినాయక్, మాజీ కౌన్సిలర్ వాల్య, ఈర్ల నర్సింహారెడ్డి, నవరత్నంరెడ్డి, హసన్‌అలీ, వాచీపల్లి వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, రవినాయక్, రాజునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

మహిళలని కూడా చూడకుండా అరెస్టు చేసి జైలుకు

నవతెలంగాణ-చిలుకూరు

మహిళలని కూడా చూడకుండా అరెస్టు చేసి జైలుకు పంపించారని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వంగూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈనెల 12వ తేదీన బేతవోలు గ్రామంలోని కనకదుర్గమ్మ దేవాలయంలో ఎస్సీ, బీసీ వర్గాల మధ్య జరిగిన దాడిలో బీసీలను జైలుకు పంపించకుండా ఎస్సీల మీద మాత్రమే కేసులు పెట్టి జైలుకు పంపించడం అన్యాయమన్నారు.గొడవలో లేని మహిళలపై కూడా కేసు పెట్టి జైలుకు పంపించడం అరాచకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రెడపంగు వీరయ్య, నారకట్ల గోపి, వంగూరి రాంబాబు, నెమ్మాదినవీన్, రవి, రెమిడాల వీరయ్య, జ్యోతి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఎనిమిది ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-మునగాల



మండలంలోని ఎనిమిది గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ లిగొండ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ రమేశ్‌దీన్‌దయాల్‌తో కలిసి మాట్లాడారు. మునగాల, నేలమర్రి, నర్సింహుల గూడెంలో ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మునగాల పీఏసీఎస్ ద్వారా బరాఖత్‌గూడెంలో సెంటర్, ఆకుపాముల పీఏసీఎస్ ద్వారా ఆ సంఘం పరిధిలోని రైతులు కోసం ఆకుపాములలో సెంటర్, కొక్కిరేణి పీఏసీఎస్ ద్వారా గణపవరంలో సెంటర్, తాడువాయి సింగిల్ విండో ద్వారా తాడువాయి, విజయ రాఘవాపరం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్స్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.ఒక్క తాడువాయి సెంటర్‌లో మాత్రం దొడ్డురకం వరి ధాన్యం కొనుగోలు చేస్తారని తెలిపారు. ఇక్కడ సన్నరకం ధాన్యం కొనుగోలు కు అనుమతి లేదని తెలిపారు.మిగిలి ఏడు సెంటర్లలో రైతులు సన్నరకం ధాన్యాన్ని అమ్ముకోవచ్చన్నారు. మండలంలోని రైతాంగం సన్నరకం ధాన్యాలను కొనుగోలుకేంద్రాల్లో విక్రయింకొని ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కల్లుగీత, వృత్తి రక్షణ, వృత్తిదారుల హక్కుల సంక్షేమం కోసం 1957 నాటి వరంగల్ జిల్లా గార్లలో ఏర్పడిన ఈ సంఘం గీత కార్మికుల కోసం చరిత్రాత్మక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా వేలం విధానం రద్దు చేయబడిందన్నారు. ఈ నెల 20న ధర్మ బిక్షం భవన్ లో జరిగే 67 వార్షికోత్సవానికి గీతా కార్మికులందరూ వివిధ మండలాల నుంచి అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, నాయకులు రెడీమల శ్రీనివాసులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని సోమ్లాతండాలో గుగులోతు పుషింగు బీచానాయక్‌కు చెందిన గేదెపై శుక్రవారం సాయంత్రం పిడుగు పడడంతో మృతి చెందింది.గేదె విలువ రూ.50 వేలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

అభివృద్ధి కార్యక్రమాలపై కళాకారుల ప్రదర్శన

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణసాంస్కృతిక కళాకారుల ఆధ్వర్యంలో మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు మాదకద్రవ్యాల నిషేధం గంజాయి నియంత్రణ ,ఆరోగ్యం, ప్రకృతి వైఫల్యాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు, జిల్లా అధ్యక్షులు వెన్నెల నాగరాజు, మాగి శంకర్, గడ్డం ఉదయ్, మేడిపల్లి వేణు, పాలకుర్తి శ్రీకాంత్ ,పాక ఉపేందర్ గజ్జి ,తదితరులు పాల్గొన్నారు.

ఓట్ జిల్లా కన్వీనర్‌గా రెడ్డిపల్లి శ్రీనయ్య

నవతెలంగాణ-నేరేడుచర్ల

వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ (ఓట్) జిల్లా కన్వీనర్‌గా యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనయ్యను గత నెల 29, 30 తేదీల్లో జరిగిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా ఐదో మహాసభలో నియమించినట్లు తెలిపారు. ఆయన నియామకం పట్ల శుక్రవారం యూటీఎఫ్ మండల కార్యదర్శి బి.అక్కయ్య బాబు సీనియర్ నాయకులు నెమ్మది వెంకటేశ్వర్లు, నాగండ్ల నరసింహారావు, వై కృష్ణయ్య ఎండి రషీద్ ఖాన్, పి వీరబాబు ,వై.జానయ్య ,ఎం యాదగిరి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మా గ్రామ ప్రభుత్వ భూములను లాక్కోవొద్దని వినతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మా గ్రామ ప్రభుత్వ భూములను మా గ్రామానికి ఉంచాలని ప్రభుత్వ భూములను ఇతరులకు కేటాయించవద్దని, శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. చీకటిమామిడి గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 692లో గల ప్రభుత్వ భూమిని గ్రామ అవసరాల కోసం భవిష్యత్ తరాల కోసం గ్రామ రెవిన్యూ ఆధీనంలోనే ఉంచాలని ప్రభుత్వ భూమిని ఇతరులకు కేటాయించవద్దని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో తిప్పారం భానుప్రకాష్, బొర్రా నర్సింహ ఉన్నారు.



గాలికుంటు వ్యాధి నివారణా టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పశువులకు, పాడి గేదలు, ఆవులకు, గాలికుంటు వ్యాధి నివారణకు వెటర్నరీ శాఖ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మండల వెటర్నరీ డాక్టర్ చైతన్య అన్నారు. పశువులకు పాలిగేదలకు ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణా ఉచిత టీకా పంపిణీ ఆలేరు, తూర్పుగూడెం ,కొలనుపాక గ్రామాలలో నిర్వహించారు.డా నవీన్‌రెడ్డి మాట్లాడుతూ పశువుల పాకలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 294 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ఎల్ వో శ్రీనివాస్, స్టాఫ్ స్వామి, రమ ,వరలక్ష్మి, నరసింహ శ్రావణ్, సుధాకర్, గోపి, రైతులు కర్ణాకర్, ఆంజనేయులు, సిద్ధులు పాల్గొన్నారు.



సంకల్పసిద్ధివెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సామల భాస్కర్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రేణిగుంట గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ సంకల్ప సిద్ధి వెంకటేశ్వరస్వామి వారిని శుక్రవారం తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి యువజనవిభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్ దర్శించుకున్నారు.ప్రత్యేకపూజలు నిర్వహించారు. సంకల్పసిద్ధివెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ కుంభాల ఎల్లారెడ్డి సామల భాస్కర్‌ను శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ స్వామివారికి సమర్పించిన కరెన్సీ దండ నుండి కరెన్సీ నోటును వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ సభ్యులు, రఘునాథపురం దేవస్థానం ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట గ్రామపంచాయతీ సిబ్బంది ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.మెరుగు ఆనందం కుమారుడు మెరుగు శ్రీనివాస్ మృతి చెందగా గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి రూ.13,400 అందజేసి సంతాపం తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది దాతృత్వం పట్ల పద్మశాలి 3వ, వాడ అధ్యక్షులు పెంట రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండల కేంద్రం క్రాంతినగర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చింతకింది శ్రీనివాస్ కుమారుడు శివకుమార్ కుటుంబాన్ని పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించారు.50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి ,చిక్క శ్రావణ్ కుమార్, డాక్టర్.సి హెచ్. వెంకటయ్య వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, చింతకింది కృష్ణ చింతకింది మార్కండేయ, చింతకింది సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు నివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అనారోగ్యం కారణంగా హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందిన, కాంగ్రెస్ కార్యకర్త జానకిరాము మృతదేహానికి, ఆలేరు పట్టణంలో శుక్రవారం పార్టీ సభ్యులు పూలమాలలేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢసానుభూతి సంతాపంతెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

బిక్కేరు వాగులో గోదావరి జలాలు

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలపరిధిలోని జానకిపురం బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు ప్రవేశించడంతో చెక్ డ్యామ్ వద్ద గోదావరి జలాలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు శుక్రవారం పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిక్కేరు వాగులోకి గోదావరి నీళ్ళు రావడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొలబోయేన లింగయ్య యాదవ్, కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి బోనాలు ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి వారి బోనాల జాతర సందర్భంగా శుక్రవారం గౌడ కులస్తులు అందరూ కలిసి స్వామివారికి నీళ్ల బిందెలతో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం పెద్దగౌడ్ వరుగంటి శ్రీనివాస్‌గౌడ్, ముస్తాబుదారుల అధ్యక్షులు మునుకుంట్ల సుధాకర్ గౌడ్, కంఠమహేశ్వరస్వామి గుడి చైర్మెన్ కలగోని శ్రీధర్‌గౌడ్, బుర్ర స్వామిగౌడ్, కలగోని అశోక్‌గౌడ్, బుర్ర ముత్యాలుగౌడ్, మునుకుంట్ల నర్సింహగౌడ్, పబ్బు శ్రీనివాస్ గౌడ్ , బుర్ర విజయ్‌గౌడ్, బుర్ర శివకుమార్‌గౌడ్, పల్లెకాడు దర్శన్‌గౌడ్, మునుకుంట్ల రాజుగౌడ్,వరుగంటి మహేష్‌గౌడ్, కొండ శివ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో అర్హులైన పేదలు భూమి సాగు చేసుకుంటున్న పట్టాలు లేకపోవడంతో రైతుబంధు, రైతుబీమా రావడం లేదని, దళిత రైతు భూములకు వెంటనే పట్టాలివ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన తెలియజేశారు.గత ప్రభుత్వ పాలనలో రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఇవ్వ లేదన్నారు.ఇప్పటికీ తాతలు ముత్తాతల నుండి 40 ఏండ్ల నుండి భూమిని సాగు చేసుకొని బతుకుతున్న దళితులకు పట్టాలని ఇవ్వాలని కోరారు. కొల్లూరు గ్రామంలో దార ఉదయ, దయ్యాల నారాయణ, సీత నర్సయ్య,సీత చంద్రయ్య ధార రాములమ్మ, తదితరులకు పట్టాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెక్కవెంకటేష్, చౌడబోయిన కనకయ్య, తెడ్డు ఆంజనేయులు, గొట్టిపాముల శ్రీనివాసరాజు, ఆంజ నేయులు, ఉదయ, సామి, కిష్టయ్య, భిక్షపతి పాల్గొన్నారు.



యువత స్వయం శక్తితో ఎదగాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

యువత స్వయంశక్తితో ఎదగాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంతం భాస్కర్‌రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండలం ధర్మోజీగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు రాచకొండ భార్గవ్ ధర్మోజీగూడెం స్టేట్ వద్ద బస్టాప్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టీ హౌస్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు బోయ దేవేందర్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ నరసింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీసతీష్ పాల్గొన్నారు.

శామీర్‌పేట ప్రాజెక్టు ఊసెత్తని ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-బొమ్మలరామారం

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం శామీర్‌పేట ప్రాజెక్టు ఊసుఎత్తడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విమర్శించారు.శుక్రవారం బొమ్మలరామారం మండలకేంద్రంలో నిర్వహించిన ఎనిమిదవ సీపీఐ(ఎం) మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం శామీర్పేట ప్రాజెక్టును నిధులు కేటాయించి పూర్తిచేశామని ఎన్నో మాటలు చెప్పి మాయమయ్యారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం షామీర్పేట ప్రాజెక్టు ఊసులు ఎత్తడం లేదు ఎందుకని ప్రశ్నించారు.ఈ ప్రాజెక్టు ద్వారా బొమ్మలరామారం మండలంలో 10 గ్రామాలకు సాగునీరు త్రాగునీరు వస్తుందని సుమారుగా 3000 ఎకరాల భూమి సాగు చేసుకుంటున్నారని రైతులు సాగు చేసుకుంటూ సుమారుగా రైతులు 3000 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారని,మండలంలో సుమారుగా 10 గ్రామాలు 3000 ఎకరాల సాగు భూమికి ఉపయోగపడుతుందని.ఎందుకు ఈ ప్రాజెక్టు పైన నిర్లక్ష్యం చేస్తున్నదని అధికారంలోకొచ్చిన ఏ ప్రభుత్వమైనా ప్రాజెక్టు ను పూర్తిచేస్తామని అనేక సంవత్సరాలు నుండి చెబుతున్న నేటికీ అసంపూర్తిగానే ఉన్నదని, నీరొచ్చే కాలువలో గడ్డి పెరిగి కాలువ కూడిపోయి నీరు రావడంలేదన్నారు.బడ్జెట్ కేటాయించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉన్న సాగు త్రాగునీరు కు ఉపయోగపడే ప్రాజెక్టుల వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే ప్రజలను సమీకరించి ఆ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని కోరారు.అర్హులైన పేదలందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు,రైతుబంధు,రుణమాఫీ, ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లస్థలాలు, ఇండ్లు నిర్మాణం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాక్యల శ్రీశైలం,గోల్కొండ బ్రహ్మాచారి,సల్లూరి కుమారు ,సాయికుమార్ ,సాయిలు,రవి వెంకటేష్,పున్నమ్మ,యాదయ్య, కేంసారం భిక్షపతి, మైలారం,లక్ష్మయ్య,కేంసాహారం స్వామి,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా పోతరాజు జహంగీర్

నవతెలంగాణ-తుర్కపల్లి

సీపీఐ(ఎం) మండల ఎనిమిదవ మహాసభలో మండల నూతన కమిటీ 9 మందితో నూతన కార్యదర్శిగా మూడవసారి పోతరాజు జహంగీర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం శుక్రవారం తెలిపారు.అనంతరం నూతన మండల కార్యదర్శిగా ఎన్నికైన పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రజలతో చర్చించి ఉద్యమాలు నిర్వహించడంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాసంఘాలను బలోపేతం చేసి ప్రజా పునాది పెంచుకుంటామన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామసభలు నిర్వహించి ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ హామీల అమలుకై ప్రజాఉద్యమాల ద్వారా ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామని తెలిపారు.నూతన మండల కమిటీ సభ్యులుగా కొక్కొండ లింగయ్య, గడ్డమీది నర్సింహ, తలారి మాతయ్య ,తూటి వెంకటేశం, ఆవుల కళమ్మ,దార్ల దుర్గయ్య ,కడియాల నాగులు ,గుండెబోయిన వెంకటేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని తుర్కపల్లి గ్రామ శివారులో ఉన్న మూసీనది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గురువారం రాత్రి ఇసుక తరలిస్తుండగా పోలీసులు కక్కిరేణి గ్రామ శివారులో లోడుతో వస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను అడ్డగించగా డ్రైవర్లు తప్పించుకుని ప్రయత్నం చేస్తుండడంతో పోలీసులు వెంబడించి పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పరీక్షాకేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని,పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని టీజీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి అన్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై చైర్మెన్ మహేందర్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్-3,2 పరీక్షలు నిర్వహణకు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు.స్ట్రాంగ్‌రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్ ల ప్రకారం సిబ్బందిని నియమించి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో (15) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.జిల్లావ్యాప్తంగా 6216 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు.ఇబ్బందుల్లేకుండా పోలీస్, రెవెన్యూ, పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉంచామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హనుమంతు కే.జెండగే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాధరావు,ఎగ్జామ్స్ సూపరింటెండెంట్ పార్థసింహరెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థి సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని పీడీఎస్‌యూ ఉమ్మడితెలుగురాష్ట్ర కమిటీల ప్రధాన కార్యదర్శులు ఎస్‌వీ.శ్రీకాంత్, నాగరాజులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ నుండి దినేష్‌గార్డెన్స్ వరకూ డప్పు చప్పులతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఆర్.ఉదయ్, మామిడాల ప్రవీణ్ అధ్యక్షతన అర్ధ శతాబ్దోత్సవపు సభ నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడారు.ఉస్మానియాయూనివర్సిటీలో జార్జిరెడ్డి స్థాపించిన పీడీఎస్‌యూ జంపాల చంద్రశేఖర ప్రసాద్, రంగవల్లి, మారోజు వీరన్న, కొలనుపాక ప్రాంతానికి చెందిన కోలా శంకర్ లాంటి ఎందరో అమరవీరుల త్యాగాలతో నిర్మించబడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల కోసం కొట్లాడుతూ, ఎన్నో అక్రమ నిర్బంధాలను కేసులను భరిస్తూ ప్రభుత్వాలను ఎదురిస్తూ విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఉస్మానియా యూనివర్సిటీ టాగోర్ ఆడిటోరియంలో జరిగే రాష్ట్రస్థాయి అర్థ శతాబ్దోత్సవ సభకు జిల్లా నుండి పూర్వ ప్రస్తుత విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్దన్, ఎం.భిక్షపతి,పూర్వ అధ్యక్ష కార్యదర్శులు గడ్డంనాగరాజు, బేజాడికుమార్, సహదేవ్, తొలితరం పీడీఎస్‌యూ నాయకులు పూల నాగయ్య, కడకంచి కిష్టయ్య, మందసోమరాజు, గడ్డం సిద్ధులు, ప్రజాసంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఇ.కుమార్, పడాలశివ, కుమారస్వామి, బాలకృష్ణ, ఎం.మహేష్, ఆకులకృష్ణ, మురళి, పరమేష్, ఇక్కిరిబీరయ్య,స్వేచ్ఛ, మధు, బర్మాబాబు, సిద్ధులు, సిహెచ్ రాజయ్య, నేరేడుస్వామి, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు మార్కెట్ అధికారులు, వ్యవసాయ శాఖ, పీఏసీఎస్ అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసుకుం టున్నారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, మార్కెట్ కమిటీచైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఇతర వ్యవసాయ అధికారులతో కలిస్టి కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పిఎసిఎస్,ఇతర సంఘాల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలుకు 370 సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు.223 సెంటర్లు దొడ్డు వడ్లకు, 47 సన్నాలకు కేటాయించారు. జిల్లావ్యాప్తంగా మండలానికి నాలుగు చొప్పున సన్నాలకు కొనుగోలుకు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ముందుగా చెప్పినట్టుగానే 500 చొప్పున బోనస్ క్వింటాలకు అందేలా చూస్తామని అధికారులు చెబుతున్నారు.ధాన్యాన్ని దళారులకు అమ్మ వద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్లలోనే అమ్మాలని సూచించారు. ధాన్యం అమ్మిన మూడు రోజులలోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామని చెబుతున్నారు.జిల్లావ్యాప్తంగా 30 లక్షల గనీబ్యాగుల అందుబాటులో ఉన్నాయని , 140 లారీలతో ట్రాన్స్‌పోర్టు సౌకర్యం కల్పించామని చెబుతున్నారు. గతేడాది 53,300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఈ ఏడు 86 వేల 110 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో స్థానిక కార్మికులకే అవకాశమివ్వాలి



నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకే అవకాశం కల్పించి వారికి ఉపాధి కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు వందలాది మంది ఉన్నారని, పక్క రాష్ట్రలైనా ఆంధ్ర, బీహార్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులు అధిక సంఖ్యలో జిల్లా తక్కువకూలికి పనిచేయడంతో స్థానికంగా ఉన్న భవననిర్మాణ కార్మికులకు ఉపాధిలేకుండా పోయిందన్నారు.దీంతో కార్మికుల కుటుంబాలు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నా యన్నారు.ఈనెల 31న జరిగే ఏఐ టీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్, సహాయకార్యదర్శి గనబోయినవెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి లక్ష్మయ్య, పాల్గొన్నారు.

సిమెంటు పరిశ్రమను నిర్మించొద్దని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఆదానీ గ్రూపు నిర్మించబోయే అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయవద్దని కోరుతూ శుక్రవారం రామన్నపేట అఖిలపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వెన్‌షాలోమ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంటు పరిశ్రమ మూలంగా భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని, చుట్టూరా 12 గ్రామాల పై దీని ప్రభావం పడుతుందని, రైతాంగం తీవ్రంగా నష్టపోతారని వాపోయారు.ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు నష్టం కలిగించే కాలుష్య పరిశ్రమను అరికట్టడం కోసం చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పర్యావరణ పరిరక్షణవేదిక కో కన్వీనర్ ఎండి రెహన్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సీపీఐమండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ,, మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీ రాజ్, మాజీ వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, మదూరి ప్రభాకర్‌రావు, రామిని రమేష్, బీఎస్పీ నాయకులు మల్లయ్య, మహమ్మద్ జమీరుద్దీన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాలుష్య నియంత్రణ మండలికి విన్నవించిన అఖిల పక్షాలు

కాలుష్యకారకమైన సిమెంట్ పరిశ్రమ రామన్నపేటప్రాంతంలో పెట్టి పరిసర గ్రామాల ప్రజల ప్రాణాలకు ముప్పు తేవొద్దని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జలల పెంటయ్య టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం,టీడీపీ మండల నాయకులు ఫజల్ బేగ్,బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గూనిరాజు డిమాండ్ చేశారు. అఖిలపక్షాల ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి నల్లగొండ కార్యాలయంలో ఇంజనీర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుమ్ముధూళితో విసరసానియాలతో వాయు,శబ్ద,ధ్వని కాలుష్యం చేసే అంబుజా సిమెంట్ పరిశ్రమను నెలకొల్పకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ యాజమాన్యం కాలుష్యం నియంత్రణ మండలికి తప్పుడు సమాచారం అందించి నోటీసులో పొందుపరచడం జరిగిందని దీనిపై సమగ్ర విచారణజరపాలని ప్రజలగోడును పరిగణలోకితీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కూనూరు ముత్తయ్య, కందుల హనుమంతు ఉన్నారు.

అంబోజు అనిల్‌కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్‌కుమార్ ఏఆర్లే 36వ మషియా మాస్టర్స్ ఇన్విటేషన్ ఓపెన్ మాస్టర్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో రజత పతకాన్ని సాధించగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతుకే.జెండగే అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి రజక పథకం సాధించడం గొప్ప విషయమన్నారు. మూడేండ్లుగా అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో మన భువనగిరి పట్టణం నుండి పాల్గొనడం మనకెంతో గర్వ కారణమన్నారు.కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి కే.ధనంజనేయులు మాట్లాడుతూ అంతకుముందు ఆంబోజు అనిల్‌కుమార్ ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూనే ఖాళీ సమయంలో అథ్లెటిక్స్ లో కసరత్తు చేస్తూనే గతంలో రెండుసార్లు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో పాల్గొని 8 పతకాలను సాధించడం జరిగిందన్నారు.అందులో రెండు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, నాలుగుబ్రాంజ్ మెడల్స్ ఉన్నాయన్నారు.



ఇందిరమ్మ కమిటీలను అన్ని రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వలిగొండ

ఇందిరమ్మ కమిటీలను అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కమిటీలుగా మార్చొద్దని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలతో కమిటీలను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శుక్రవారం డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలనీ ఆదేశిస్తే వాటిని కాంగ్రెస్ కమిటీలుగా మార్చొద్దని అందరి భాగస్వామ్యం ఉండేలా అధికారులు వెంటనే గ్రామ సభలను ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలతో కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.తద్వారా అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా నిర్వహించే ప్రభుత్వ అధికారులపై జిల్లాస్థాయిలో కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





లక్ష్మాపురం - కొత్తగూడెం రోడ్డు మంజూరు

- 30 ఏండ్ల కల నెరవేరినట్లైంది
- ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని లక్ష్మాపురం గ్రామం నుండి కొత్తగూడెం గ్రామం వరకు నూతన రోడ్డు నిర్మించడానికి ప్రభుత్వం కోటి రూపాయలను మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ విడుదల చేయడంతో గ్రామంలో హర్షాతిరేకలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆయన క్యాంపు కార్యాలయంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, నాయకులు శంభాల వెంకటేశం తదితరులు ఉన్నారు.

30 ఏండ్ల కల నెరవేరింది.

కాంగ్రెస్ పార్టీ నాయకులు శంభాల వెంకటేష్

ఎమ్మెల్యే వేముల వీరేశం చరవతో 30 ఏండ్ల కల నెరవేరింది. గ్రామానికి వెళ్లడానికి సరైన రోడ్డు లేక చాలా ఇబ్బందులు ఇబ్బందులు పడ్డాం. ఎమ్మెల్యే వేముల వీరేశం పట్టుదలతో మా గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు.మా ఊరు అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని మేము సంపూర్ణంగా స్వాగతిస్తూ, ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాం.రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేస్తూ మా ఆశలు నెరవేర్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో గ్రామ సంఘం-2 ద్వారా వానాకాలం వడ్ల కొనుగోలు సెంటర్‌ను ఆ మె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత కలిగిన సన్న రకం ధాన్యాన్ని సెంటర్‌కు తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు పొందాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేశ్ దీన్ దయాళ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, సీసీ సత్యం,వీఓఏ సామ్రాజ్యం పాల్గొన్నారు.



60క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం సుమారు మూడు గంటల సమయంలో గుడుగుంట్లపాలెం, మూసోద్దుసింగారం, ఎల్లాపురం గ్రామాలకు సంబంధించిన సుమారు 60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రెండు ట్రాక్టర్ల పై తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.బియ్యం లోడుతో ఉన్న వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు ఎస్సై లక్ష్మీనర్సయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పాశం నర్సయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- **మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పాశం నరసయ్య మరణం ఆపార్టీకి తీరంలోటని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం హుజూర్‌నగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన నర్సయ్య అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియని దుస్థితిలో నరసయ్య తన జీవితాంతం ఎర్రజెండా నీడలో ఉన్నారని, పార్టీ కొరకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.ఈప్రాంతంలోనే గాక హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పార్టీలో నర్సయ్య తెలియని వారే లేరన్నారు.ఆయన ఎంపీటీసీగా ఉన్న కాలంలో పేదలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, అంతర్గత రహదారుల కొరకు పనిచేసిన నేత అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, పారేపల్లి శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, కందగట్ల అనంతప్రకాష్, దుగ్గి బ్రహ్మం వట్టేపు సైదులు,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మకొమ్మయోన,రేపాకుల మురళి,జక్కుల వెంకటేశ్వర్లు,తురక వీరయ్య,పాశం వెంకటనారాయణ రేపాకుల వీరస్వామి,కౌన్సిలర్ త్రివేణి, సింగిల్ విండో డైరెక్టర్ ఇందిరా లక్ష్మి, ఎలక సోమయ్య గౌడ్, తంగేళ్ళ వెంకటచంద్ర, రాచమల్ల రామస్వామి,తంగెళ్ళ గోపరాజు, పారేపల్లి శ్రీను,దుగ్గి వేణు, బద్దుల సైదులు,చీకూరి తిరుపయ్య,సిద్దల వెంకటయ్య,మడూరి నర్సింహాచారి, గుండు సైదులు,వట్టికూటి నాగేశ్వరరావు,కాసాని వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, జక్కుల మల్లయ్య, జాల గురవయ్య కౌన్సిలర్ జక్కుల వీరయ్య, జక్కుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు**

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. అనంతరం జరిగిన మహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా షేక్ ఖాజామియాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, షేక్ జానీ, షేక్‌పాషా, లింగయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గొలుసుకట్టు కాల్వలతో చెరువులను నింపేందుకు కృషి

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-తుర్కపల్లి

ఆలేరు నియోజకవర్గంలో సుమారు 25 రోజుల నుండి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రతి చెరువు ప్రతి ప్రాజెక్టు ప్రతి కాలువ తిరుగుతూ జలయజ్ఞం కొనసాగిస్తున్నారు.శుక్రవారం మండలంలోని గంధమల్ల నుండి ప్రారంభమైన ఈ జలయజ్ఞం కార్యక్రమం భాగంగా యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి ,దాతరపల్లి, వద్ద కాల్వలను సందర్శించారు.జంగంపల్లి వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో దాతరపల్లి, రాళ్లజనగం, గొల్లగుడిసెలు, యాదగిరిగుట్ట, వంగపల్లి,చోల్లేరు, మహబూబ్‌పేట గ్రామం నుండి మోటకొండూరులోని బిక్కేరువాగు వరకు ఈ నీటిని పంపించేందుకు, అదేవిధంగా తుర్కపల్లి మండలంలోని సంగ్య తాండ,తోకచేరువు కి నీటిని పంపే పైప్‌లైన్‌ను సందర్శించారు.అనంతరం మల్కాపూర్ గ్రామ శివారులో కాల్వ వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో మల్కాపూర్, ఇప్పటికే నిండిన తోకచెరువు నుండి మల్లాపూర్, సైదాపూర్, మాసాయిపేట, మైలార్‌గూడెం, రామాజీపేట,తాళ్లగూడెం వరకు అధికారులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో మ్యాపును పరిశీలిస్తూ చెరువులు నింపేందుకు కృషి చేస్తున్నారు.





ట్రాన్స్‌కో ఏఈగా సీనయ్య

నవతెలంగాణ-చిలుకూరు

ట్రాన్స్‌కో ఏఈగా సీనయ్య చిలుకూరు బాధ్యతలను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కోదాడ రూరల్ నుండి చిలుకూరు మండలానికి బదిలీపై వచ్చానన్నారు.చిలుకూరు మండలానికి కరెంటు సరఫరా విషయంలో ప్రజల నుండి పలు రకాల సూచనలు జాగ్రత్తలను తీసుకొని ముందుకు కొనసాగుతానన్నారు.నూతన సబ్ ఇంజనీర్‌గా గుండు పరశురాములు చిలుకూరు మండలానికి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ నుండి బదిలీపై చిలుకూరు మండలానికి రావడం జరిగిందన్నారు.విధుల నిర్వహణ విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో లైన్‌మెన్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు చిరస్మరణీయం

- **సీపీఐ(ఎం) కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి**

నవతెలంగాణ-కేతెపల్లి

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసి అమరులైన వారి ఆశయాలు ఎల్లప్పుడూ చిరస్మరణీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బండ పాలెం గ్రామానికి చెందిన ఆ పార్టీ శాఖ కార్యదర్శి ఆదిమల్ల నాగయ్య సతీమణి ఆదిమల్ల జానమ్మ (40) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానమ్మ తన జీవించి ఉన్నంతకాలం పార్టీ సభ్యురాలుగా కొనసాగుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను అమలు చేయడం కోసం భర్త నాగయ్యకు పూర్తిగా సహకారం అందించిన వ్యక్తి అని కొనియాడారు. జానమ్మ చిన్న వయసులోనే చనిపోవడం బాధాకరమైన విషయమన్నారు. జానమ్మ మృతికి సంతాపాన్ని కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జోచ్చిన వెంకులు,మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య లకపాక రాజు, మండల మాజీ కార్యదర్శి పార్టీ మండల నాయకులు చౌగోని నాగయ్య అల్లి ప్రభాకర్ పాల్వాయి కేశవులు వీరేష్ వంగూరి వెంకన్న పేరిక మల్లయ్య పాల్గొని నివాళులర్పించారు.



గ్రామపంచాయతీల్లో జన సురక్షబీమా పథకాలపై ప్రచారం

- **ఈనెల 15 నుంచి మూడు నెలలపాటు ప్రచారం**
- **కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

బీమా పథకాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఈ నెల 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 15 వరకు మూడేండ్ల పాటు పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై పథకాల ప్రచారాన్ని గ్రామపంచాయతీల్లో చేపట్టాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే ఆదేశించారు. శుక్రవారం మినీ మీటింగ్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.పీఎంఎస్బీవైలో ఏడాదికి రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా కవర్ అయ్యేలా 18-70 ఏండ్ల మధ్య వయస్సున్న వారు అర్హులన్నారు. పీఎంజేజేబీవైలో రూ.436 వార్షిక ప్రీమియంతో అన్ని రకాల మరణాలను కవర్ చేస్తుందన్నారు.18-50 ఏండ్ల మధ్య వారు ఈ బీమా పొందవచ్చన్నారు.బీమా పథకాలను అన్ని బ్యాంకులు, తపాలా కార్యాలయాల నుంచి పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కే.శివరామకృష్ణ,పశుసంవర్ధక శాఖ అధికారి వి.కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి సునందరెడ్డి, బ్యాంకులు, నాబార్డు, పోస్టల్ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు.

పంట రుణాలన్నింటిని నవంబర్ 5 నాటికి వంద శాతం ఇవ్వాలి

- **గృహ, విద్య రుణాల యూనిట్ల లక్ష్యాలను 50 పూర్తి చేయాలి**
- **సూక్ష్మ తరహా యూనిట్ల గ్రౌండింగ్‌కు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి**
- **కలెక్టర్ సి నారాయణరెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా పూర్తిగా వ్యవసాయం పైన ఆధారపడినందున బ్యాంకర్లు పంట రుణాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ సి .నారాయణరెడ్డి కోరారు. ప్రత్యేకించి ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట రుణాలన్నింటిని నవంబర్ 5 నాటికి నూటికి నూరు శాతం ఇవ్వాలని చెప్పారు. అలాగే వార్షిక పంట రుణాలలో సైతం 50 శాతం లక్ష్యాలను సాధించాలని చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాధాన్యత రంగంలోకి వచ్చే గృహ నిర్మాణ, విద్యా రుణాల గ్రౌండింగ్ లక్ష్యాలను 50 శాతం పూర్తి చేయాలని అన్నారు. అలాగే సూక్ష్మ తరహా రుణాలలో భాగంగా కనీస యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు 3 ప్రత్యేక శిబిరాలను నిర్వహించాల్సిందిగా బ్యాంకర్లతో కోరారు. ఐకెపి, మెప్మా ద్వారా అమలు చేసే బ్యాంకు రుణాలకు సంబంధించి జాబితాను రూపొందించి సంబంధిత బ్యాంకులకు తక్షణమే పంపించడం ద్వారా లబ్ధిదారులకు బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే యూనిట్లలో సైతం 50 శాతం యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ శాఖల ద్వారా బ్యాంకుల సహకారంతో అమలు చేసే యూనిట్లను జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ఎస్సీ, ఎస్టీ తదితర యూనిట్లను వచ్చే బ్యాంకర్ల సమావేశం నాటికి అన్ని యూనిట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇకపై నిర్వహించే బ్యాంకర్ల కమిటీ సమావేశానికి తప్పనిసరిగా ఆయా బ్యాంకుల నియంత్రణ అధికారులు మాత్రమే హాజరయ్యేలా చూడాలని కోరారు. వ్యవసాయ పంట రుణాలతో పాటు, ఆర్థిక చేయూత యూనిట్లు, తదితర యూనిట్లు అమలు చేయడంలో బ్యాంకర్లు చొరవ చూపాలని ఆయన తెలిపారు. పంట రుణాల తోపాటు, బ్యాంకర్లు రుణాల రెన్యూవల్ పై దృష్టి సారించాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, ఎల్ డి ఎం శ్రామిక్, ఆర్బిఐ ఎజిఎం పృథ్వి,నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏజీఎం విజయభాస్కర్, ఇతర బ్యాంకు నియంత్రణ అధికారులు, జిల్లా పరిశ్రమల శాఖ జెడి జి.కోటేశ్వర రావ్,వ్యవసాయ శాఖ జెడి. శ్రవణ్,ఇంచార్జ్ డిటీడీవో రాజ్ కుమార్,ఎస్సి కార్పొరేషన్ ఈడి మంగ్యా నాయక్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించి మద్దతు ధర పొందాలి

- **డివిజన్ లో 74 దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
- **తొలిసారిగా 51 సన్న రకం, 23 దొడ్డు రకం కేంద్రాల ఏర్పాటు**
- **రెండు చెక్‌పోస్ట్‌ల ఏర్పాటు**
- **సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలంపాటి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరులకు సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు 74 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 34 పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలు కాగా 41 ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తొలిసారిగా సన్న రకం దాన్యం కొనుగోలు చేసేందుకు 51 కేంద్రాలను, సాధారణ రకం (దొడ్డు రకం) ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా 23 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు చేస్తుందన్నారు. గ్రేడ్ ఏ రకం సన్నధాన్యానికి కింటాలుకు 2,320 రూపాయలతో పాటు రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ధాన్యంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన ప్రాంతం నుంచి 24 గంటల్లోగా లారీల ద్వారా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిర్యాలగూడ ప్రాంతంలో ప్రస్తుతం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం లేదన్నారు. ఇతర రాష్ట్రాల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రాకుండా వాడపల్లి నాగార్జునసాగర్ విజయపురి నార్త్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏఓ శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.



జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు అడ్లూరు వాసి నాగయ్య ఎంపిక

నవతెలంగాణ-శాలిగౌరారం

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన యుజిసి నెట్ 2024 పరీక్ష ఫలితాల్లో మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన గరిగంటి నాగయ్య సత్తా చాటాడు. గురువారం వెలువడిన ఫలితాల్లో జే ఆర్ ఎఫ్, నెట్ లలో అర్హత సాధించి జూనియర్ ఫెలోషిప్‌కి ఎంపికయ్యాడు. జూనియర్ రీసెర్చ్ విభాగంలో 5 సంవత్సరాలు ఫెలోషిప్ అందించనున్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ తన విజయానికి కారణమైన తన తల్లి తండ్రులు,గురువులు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. .ఫెలోషిప్ సాధించడం పట్ల మిత్రులు, బంధువులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



20న సీపీఐ(ఎం) పట్టణ మహాసభ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఈనెల 20న సీపీఐ(ఎం) నల్గొండ పట్టణ 8వ మహాసభ దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి.సలీం తెలిపారు. శుక్రవారం సుందరయ్య భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మహాసభలలో మూడు సంవత్సరాల్లో చేపట్టిన ఆందోళన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణ వ్యాప్త సమస్యలపై తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం పాల్గొంటున్నారని తెలిపారు. పట్టణంలోని పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు**

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఆరేండ్ల నుండి రూ.8 వేల కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు.12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని, దీంతో తాము చేసేది ఏం లేక మూసివేస్తున్నామని ప్రకటిస్తున్నారన్నారు.విద్యాసంస్థకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్స్ అంతా బయటే ఉన్నారని, అధికారులు మాట్లడుతున్న తాళాలు తీయడం లేదన్నారు.ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఒక్కప్రక్క ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూనే ఉన్న గురుకులాలు సమస్యలు పరిష్కారం చేయడం లేదని, అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో తాళాలు వేయడంతో మరింత సమస్యలు తీవ్రతరం అవుతాయని తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధరావత్ జగన్‌నాయక్ , వెంకటేష్, వంశీ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పట్టుదల ఉంటే సాధించలేనిదేమీ లేదు

- **ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఉద్యోగాలు, ఒకరికి ఐదు ఉద్యోగాలు, ఒకరు ఎంబీబీఎస్**

నవతెలంగాణ-నాంపల్లి

పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదు అని ఒకే కుటుంబానికి చెందిన అక్క తమ్ముళ్లు నిరూపించారు. మండలంలోని రాందాస్ తండా గ్రామపంచాయతీ చెందిన మెగావత్ రాందాస్-సరోజ దంపతులకు ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవల పెద్ద కుమార్తె మెగావత్ సింధుజ జూనియర్ లెక్చరర్(బొటని) ఉద్యోగం సాధించగా రెండవ కుమారుడు మెగావత్ శశిధర్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, జెన్కోలో అసిస్టెంట్ ఇంజనీర్, బీహెచ్‌ఈఎల్‌లో ఇంజనీర్, గ్రూప్ 4 ఉద్యోగం, ఎన్ఐటి వరంగల్‌లోని ప్రముఖ బహుళ జాతీయ సంస్థలో క్యాంపస్ ప్లేస్మెంట్‌తో కలిపి మొత్తం నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు, ఒక ప్రైవేటు ఉద్యోగం సాధించాడు. చిన్న కుమారుడు మెగావత్ శ్రీధర్ ప్రస్తుతం ఎంబీబీఎస్ 3వ సంవత్సరం కొనసాగిస్తున్నాడు. ఉన్నత ఉద్యోగాలు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ పిల్లలను చదివించాలనే తమ ఆశయానికి తోడు వారు ఎంతో పట్టుదల, కృషి వల్ల విజయాలను సాధించ గలిగారని తెలిపారు.





నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందాలి

- **మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**

నవతెలంగాణ-సూర్యాపేట

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధరను పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక రాయినిగూడెం ప్రాంతాల్లో వార్డు కౌన్సిలర్ బి ఎల్ల గంగాభవాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఎమ్మార్వో శ్యాం సుదర్శన్ రెడ్డి, టీఎంసీ శ్వేత,సీవో సువర్ణ,ఐకెపి కేంద్రాల నిర్వాహకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో...


మద్దిరాలలో...

ఆత్మకూరుఎస్: మండలంలోని ఏనుబాముల గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపిడిఓ హసిం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మంజుల , సిసిలు చందు, యాదగిరి, సుధాకర్ కార్యదర్శి శర్వాన్ ఖాన్ ,గౌస్య సెంటరు భాద్యులు రైతులు పాల్గొన్నారు.

మద్దిరాల: దళారులను మీ రైతులు మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 మద్దతు ధర పొందాలని అదేవిధంగా సన్న రకానికి చెందిన 33 రకాల వడ్లకు అదనంగా రూ.500 బోనస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఏపిఎం మైసయ్య, మండల వ్యవసాయ అధికారి అనిసా రుహి సీసీ రమేష్, ఏఈఓ ఆయూష, రైతులు సొధం శ్రీను , సందీప్ రెడ్డి, ఐకెపి నిర్వాహకులు రాజేశ్వరి, మహిళలు రైతులు తదితరులు ఉన్నారు.

అరుణోదయ నాగన్నకు సుద్దాల హనుమంతు జాతీయ పురస్కారం

నవతెలంగాణ-కట్టంగూర్

సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారానికి అరుణోదయ సాంస్కృతిక వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అరుణోదయ నాగన్న ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్లను ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం మండల ంలోని ఐటిపాముల గ్రామంలో ఆవిష్కరించారు. నేడు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ అవార్డు ను అరుణోదయ నాగన్నకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కవులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారిని వేముల పుష్ప, టి పి ఎస్ కే జిల్లా బాధ్యులు ఇటికల సురేందర్, పరకాల అజయ్, గంట బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌కు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రానికి చెందిన పోతబత్తిన శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలయ్యాడు.ఈ ప్రమాదంలో ఆపరేషన్ చేసి కుడి కాలును తొలగించారు.శుక్రవారం ఓపెన్ ఐస్ సొసైటీ తరపున రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.విషయమై హైకోర్టు న్యాయవాది డాక్టర్ భూక్యా కృష్ణానాయక్ మాట్లాడుతూ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మండలంలో తెలంగాణ ఉద్యమానికిఊపిరి లూదా రన్నారు.పేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో సొసైటీ తరపున తమ వంతుగా ఆర్థికసాయం అందించామన్నారు. ఈకార్యక్రమంలో సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్, షేక్ దస్తగిరి, షేక్‌అబ్దుల్ మజీద్, భూక్యా రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో ఎమ్మెల్యే ను సన్మానించిన ప్రమోద్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో రోడ్ల నిర్మాణం కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడంతో శుక్రవారం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి ఢిల్లీలోని ఎమ్మెల్యే నివాసంలో రాజగోపాల్ రెడ్డిని పుష్పగుచ్ఛం అందించి సాల్వతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే రాజన్న లక్ష్యం అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని మండిపడ్డారు. రాబోయే నాలుగేళ్లలో అభివృద్ధికి అడ్డం పట్టేలా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కానుందని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటన్నింటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి, రకరకాల కారణాలు చెబుతూ కాలం వెళ్లదీస్తుందని అన్నారు.మహిళలకు గృహ లక్ష్మీ పథకం కింద ఇస్తానన్న 2500 రూపాయలు ఏమైనవి అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున 12 వేల పథకం ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇచ్చిన హామీలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, సూర్యాపేట పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాతా, కోశాధికారి జయమ్మ, భాస్కర్, జానయ్య, జలెందేర్, యేసు, ఎల్లమ్మ,పద్మ, అనసుర్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి పై దాడి -కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలం లోని కోట్యా నాయక్‌తండాలో గురువారం రాత్రి రోడ్ పై నడుచుకుంటూ వెళ్తున్న దరావత్ సైదా పై అదే గ్రామానికి చెందిన ధరావత్ రాజు, దరావత్ రాహుల్, బానోత్ రాజేష్‌లు దాడి చేసి గాయపరిచడం వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్‌నాయక్ తెలిపారు. సైదా సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. సైదా భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్ నాయక్ తెలిపారు.

గురుకులాలకు అద్దె చెల్లింపులు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

అద్దె భవనాలలో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు అద్దె చెల్లింపులు వెంటనే చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలును అద్దె చెల్లించకపోవడం వల్ల యాజమానులు తాళ్ళం తీయడం లేదన్నారు .దసరా సెలవుల అనంతరం పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తుంగతుర్తి, బెల్లంపల్లి, తాండూరు, వరంగల్, భూపాలపల్లి, హుజూర్‌నగర్,తొర్రూర్, భువనగిరిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లకు భవన యజమానులు తాళాలు వేశారన్నారు. ఒక్కపక్క ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు అంటూ ఉన్న గురుకులాలు సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ నాయకులు నేర్లపల్లి జై చరణ్ ,జల్లెల ఇద్దిరాములు, పోట్ల రాకేష్,మంజుల, నేనావత్ సరస్వతి, రాధికపాల్గొన్నారు.



శ్రీనివాస్ కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా మండల నోడల్ అధికారిగా మండల విద్యాశాఖకు ఐదు సంవత్సరాలు అత్యధిక సేవలందించిన తిరుమలగిరి సాగర్ మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్ ను మండల పిఆర్టియు శాఖ అధ్యక్షులు దండా వీరారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దవూర ప్రాథమిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన సన్మానం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా విద్యాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలన్నారు. పనిచేసిన కాలంలో సహకరించిన అందరూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టి యు సంఘ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీప్రభ, జార్జి, శ్రీనివాస్ దేవేందర్, మహేష్ పాపిరెడ్డి, హిమవంత్ రెడ్డి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ వెంకటరమణ, చంద్రమౌళి, నరేందర్, బాలు, శ్రీనివాస్, బ్యులా ,రాములు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కొట్టాల గ్రామపంచాయితీకి చెందిన మేతరి నిర్మల, కల్లెట్ల వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు దవాఖానలో చికిత్స పొందారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో వచ్చినటువంటి చెరో రూ. 36,000 చెక్కును గురువారం నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేశ్ లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ మండల నాయకులు లపంగి బిక్షం, సైదులు, నీలకంఠ శివ ఊరిపక్క నర్సింహా, ఏరుకొండ లచ్చయ్య, తదితరులు, పాల్గొన్నారు.

జాతీయ పక్షి నెమలి అప్పగింత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి గురువారం జాతీయ పక్షి నెమలిని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. గురుకుల విద్యాలయంలో గాయపడి ఉన్న నెమలిని గుర్తించిన ప్రిన్సిపల్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గాయపడిన నెమలికి చికిత్స చేసిన అనంతరం అటవీ ప్రాంతంలో వదిలిపెట్టనున్నట్లు తెలిపారు.

ఎంపీఓకు మెమో, పంచాయతీ కార్యదర్శికి షోకాజ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించిన అనంతరం మండలంలోని నాగులపాటి అన్నారం పంచాయతిలోని రికార్డులను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించగా పన్ను రిజిష్టర్ లేదు.దీంతో కలెక్టర్ కార్యదర్శి అశోక్‌ను అడగగా ఇంకా పన్ను వసూలు చేయడం మొదలు పెట్టలేదని చెప్పాడు. అలాగే కార్యదర్శి గ్రామంలో పర్యవేక్షణ లేకపోవటాన్ని గమనించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి కె.అశోక్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని, పర్యవేక్షించాల్సిన ఎంపీఓ సంజీవయ్యకు మెమో జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.మండలంలోని అనాజీపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.సన్నరకం, దొడ్డురకం వడ్లు కొనుగోలు చేయుటకు విడివిడిగా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.దొడ్డు రకం వడ్లకి రూ.2320, సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ కలిపి రూ.2820 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు తాలు లేకుండా, తేమ శాతం 17 ఉండేలాగా చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు.అనాజీపురంలో సన్నరకం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని గ్రామంలో ఎక్కువశాతం రైతులు సన్నరకం సాగు చేశారని మాజీ సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తహసీల్దార్, ఎంపిడిఓ, ఏఓ, ఏపీఎం సమావేశమై సన్నరకం వడ్లు కొనుగోలుకేంద్రానికి ఎక్కువగా వచ్చే విధంగా ఉంటే సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అనంతరం నాగులపాటి అన్నారంలో ఉన్న 5100 మెట్రిక్ టన్నుల ఏఎంసీ గోదామును పరిశీలించారు. కొనుగోలుకేంద్రాల నుండి సన్నరకం వడ్లను నిల్వచేయుటకు ఏఎంసీ గోదామునుఉపయోగించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం గోదాంలోని 3500 మెట్రిక్ టన్నుల వడ్లు నిల్వ గల రెండు షెడ్లను ప్రయివేట్ వ్యక్తులకు లీజ్‌కు ఇచ్చామని, అలాగే 1600 మెట్రిక్ టన్నుల ఒక షెడ్డు ఖాళీగా ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వెంటనే లీజ్ రద్దు చేసి మొత్తం 5100 మెట్రిక్ టన్నుల నిల్వ ఉండే మూడు షెడ్డులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యానికి మాత్రమే ఉపయోగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ వీవీ.అప్పారావు, తహసీల్దార్ లాలునాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, ఏపీఎం అజయ్‌నాయక్, ఐకేపీ సెంటర్ ఇన్‌చార్జి అన్నామేరీ, వీబీకేలు ధనలక్ష్మి ఆశా, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులకు సన్మానం, వీడ్కోలు

నవతెలంగాణ-రామన్నపేట

సీనియర్ సివిల్ జడ్జి లు గా ప్రమోషన్ ప్రమోషన్ పొంది బదిలీపై వెళుతున్న స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందనా లను శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కృషి ఉంటే ఎంతటి సమస్యనైనా సాధించవచ్చునని, పనిని దైవంగా భావించి పట్టుదలతో కృషి చేయడం ద్వారా ఫలితాన్ని సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, జినుకల ప్రభాకర్, కంపాటి యాదగిరి, అశోక్ కుమార్, దూశర్ల నరేంద్ర రావు, కేమ రామదాసు, గాలి లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకట్ రెడ్డి, సుక్క శ్రవణ్ కుమార్, ఉయ్యాల హనుమంతు, శోభన్‌బాబు, అశోక్‌కుమార్, పాల్వంచ జగతయ్య, డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, కొండూరు బాలరాజు, సంగిశెట్టి బాలరాజు, యాదాసు యాదయ్య, శ్రీశైలం, దినేష్, స్వామి, రమేష్, అజీజ్, రెండు కోర్టుల సూపరింటెండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



వివిధ రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వారికి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఎం .రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్లు మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ, ఆశా, ఇతర కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన బిల్లులు కానీ, వేతనాలు కానీ, గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయకుండా పిల్లలకు పరిపుష్టిగా ఆహారం అందించాలని ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు.గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న



నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం వెంటనే నియంత్రణ చేయాలని ఈనెల 17 నుండి 28 వరకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు తగ్గించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలోకోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రాధాకృష్ణ,సహాయకార్యదర్శి శీలం శ్రీనివాస్, ఎలక సోమయ్య,జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లలో ప్రవేశాలకు అనుమతి

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో నల్గొండ ఐటిఐ(బాయ్స్), అనుముల, డిండి అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ లకు అనుమతినుందని, ఒక్కొక్కళాశాలలో 172 సీట్లు అడ్మిషన్లు పొందేందుకు ఈనెల చివరి వరకు అవకాశముందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చదువుకున్న చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు వివిధ వృత్తులలో నైపుణ్యాలను పెంపొందింపజేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలలో ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో మొత్తం నాలుగు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలకు గాను ఈ సంవత్సరానికి నల్గొండ బాయ్స్(ఐ టి ఐ), అనుముల, డిండి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలకు అనుమతి వచ్చిందని, ఈ సంవత్సరం నుండే ఈ కళాశాలల్లో కోర్సులు ప్రారంభమవుతాయని తెలిపారు. జిల్లాలోని యువత ఈనెల 30 లోపు ఆయా కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఒక్కో కళాశాలలో 172 సీట్లకు గాను 6 కోర్సులు ఉంటాయని, 4 కోర్సులు 1 సంవత్సరానికి సంబంధించి ఉంటాయని, 2 కోర్సులు మాత్రం 2 సంవత్సరాలకు సంబంధించి ఉంటాయని తెలిపారు. సోమవారం నాటికి ప్రతి కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య 100 దాటాలని, ఈ నెల 25 వరకు 172 సీట్లు భర్తీ కావాలని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఉన్నారు.



ఈడబ్ల్యూఎస్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మెన్ మధుబాబు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ నియమాకాలలో ఈ డబ్ల్యూ ఎస్ కోటా కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, విషయంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మెన్ లకుమాల మధుబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో మనువాదాన్ని అమలు చేయాలని కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయడం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆలోచన ను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మెన్‌గా లకుమాల మధుబాబు అధ్యక్షతన నల్లగొండ జిల్లా కోచైర్మన్లు అద్దంకి రవీందర్, చింతపల్లి బాలకృష్ణ, సంద యాదగిరి, నామ చక్రవర్తి, అంగరాజు స్వర్ణలత, పేయ్యాల గీత, రాష్ట్ర నాయకులు ఎన్నమల్ల అనిల్ ఆధ్వర్యంలో నియోజక వర్గ నూతన కమిటీని నియమించారు. నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ గా రొయ్య కిరణ్, నియోజకవర్గ కో కన్వీనర్లుగా అన్నిమల్ల లింగస్వామి, నల్లగొండ మండల కన్వీనర్ గా బోగరి రామకృష్ణ, కో కన్వీనర్ గా నామ రాములు, కో కన్వీనర్లుగా నల్లగొండ పట్టణ కన్వీనర్ గా ఎనమల్ల మహేష్, కో కన్వీనర్లుగా గండమల విగ్నేష్, సంద వరప్రసాద్, కట్ట సత్యం, బోగరిరవీందర్, కనగలమండల కన్వీనర్ గా రొయ్య ప్రేమ్ సాగర్, కో కన్వీనర్లుగా కందుల గణేష్, అనిమల్ మహేష్, తిప్పర్తి మండల కన్వీనర్ గా నామ రాంబాబు, పంగా రెక్క శ్రీను, జాగటి బాలు, బొల్లేదు పవన్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శి అన్నిమల డిండి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షం, గుర్రంపొడు మండల అధ్యక్షుడు ముసుకు పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిక చేసిన కేంద్రాలను వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాలి

- డీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు ఎంపిక చేసిన కేంద్రాలను వెబ్‌సైట్‌లో అప్ లోడ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి జి పి ఎస్ సి) చైర్మెన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ టిజి పిఎస్ సి చైర్మెన్, సభ్యులు గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలను చర్చించారు. జిల్లా స్థాయిలో సన్నాహాలు, కేంద్రాల ఏర్పాట్లు, సెక్యూరిటీ, పరీక్షా విధానం ,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట లో 30, కోదాడలో 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రేవెన్యు బియస్ లత, అడిషనల్ పోలీస్ నోడల్ ఆఫీసర్, డిఎస్పీ నరసింహచారి, రీజనల్ కో ఆర్డినేటర్, యస్వి డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ డా: వెంకటేశులు,కె.శరత్ బాబు, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రేడ్డి,డిటి పద్మారావు,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చదువే తపస్సు

- ప్రముఖ విద్యావేత్త ఎంఎస్.కృష్ణమూర్తి

నవతెలంగాణ-చౌటుప్పల్


విద్యార్థులకు చదువే తపస్సు అని ప్రముఖ విద్యావేత్త ఎంఎస్.కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1978-79 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అదే పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ, తొమ్మిదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు అభినందనోత్సవంతోపాటు నగదు పారితోషికం, పురస్కారాలు అందజేశారు. పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు ముత్యాల పల్లవి, కడమంచి మానసవివేక, తొమ్మిదవ తరగతిలో మఠం భవానీలు ఉన్నారు. ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బడుగు శ్రీరాములు, అంబటి ప్రమీల, కల్లెం అంజిరెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, కర్నాటి సత్యనారాయణగౌడ్, బొబ్బిళ్ల వెంకటేశ్వర్‌కుమార్, దొమ్మాటి యాదగిరిరెడ్డి, కొండ లక్ష్మణ్ పాల్గొన్నారు.



యరగాని నాగన్నకు డాక్టరేట్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ ఫ్రెండ్లీ మినిస్ట్రీస్ తెలంగాణ సంస్థ గౌరవ డాక్టరేటను ప్రకటించింది. 30 ఏండ్లకుపైగా రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలను అధిగమించి కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తూ ముందుకెళుతున్నారు.స్థానిక సమస్యలు మొదలుకొని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ వేదికలపై కార్మికుల హక్కుల కోసం గొంతెత్తారు.హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో రాజకీయ వాతావరణం అతన్ని రాజకీయాల వైపు నడిపించింది. ప్రారంభంలో వామపక్ష విద్యార్థి నాయకుడిగా ఉన్నారు.అనంతరం విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూ నాయకులుగా ఉంటూ విద్యార్థుల సమస్యల కోసం తన వంతు కృషి చేశారు.యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా పొంగులేటి సుధాకర్‌రెడ్డి,శ్రీనన్న ఆధ్వర్యంలో పనిచేశారు.ఎంపీటీసీగా, మార్కెట్‌కమిటీ చైర్మెన్‌గా పని చేశారు.ఐఎన్‌టీయూసీ అధ్యక్షునిగా ఉంటూ అసంఘటితనంగా కార్మికుల కోసం తన గలాన్ని విప్పి వారి సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేశారు.ముఖ్యమంత్రులుగా పనిచేసిన డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి,కిరణ్‌కుమార్‌రెడ్డి లతో సభ్యతగా ఉండేవారు.ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి ప్రియమైన శిష్యుడుగా ఉంటూ కార్యక్రమాల విస్తరణకు నిరంతరం కృషి చేస్తున్నారు.ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం పని చేస్తున్నారు.కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తన సలహాలు, సూచనలు ఇచ్చి ధైర్యాన్ని వారి మనస్సులో నింపారు.జెడ్ఆర్‌యూసీసీ సభ్యునిగా ఎన్నికయ్యారు.రైల్వేస్టేషన్‌లో ఉన్న సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు.2022 టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్‌గా మధుయాష్కి ఆశీస్సులతో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా వేణుగోపాల్ ద్వారా నియామకమయ్యారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత హుజూర్‌నగర్ ఎమ్మెల్యే భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్‌రెడ్డి గెలుపునకు మెజారిటీ రావడం కోసం తన వంతు కృషి చేశారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో వేగవంతంగా చేయడానికి తనవంతు కృషి చేస్తున్న నాగన్నను పలువురు బంధువులు, మిత్రులుఈ సందర్భంగా అభినందించారు.



మున్సిపల్ కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కార్మికులు నాలుగు సార్లు పంచుకొట్టాలని వేధిస్తున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ విమర్శించారు.శుక్రవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుధ్య కార్మికులపై వేధింపులను ఆపాలని నిరసన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఉదయం 5 గంటల నుండి కష్టపడి పని చేస్తుంటే అధికారులు జవాన్లు ,శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు నాలుగుసార్లు హాజరు కావాలనడం సరి కాదన్నారు. కార్మికులంతా ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. కార్మికులకు నూనెలు, సేఫ్టీ షూలు ఇవ్వకుండా ఇస్తున్నట్టుగా ఫొటో కొట్టి మళ్ళీ రిటర్న్ తీసుకుంటున్నారని తెలిపారు. కార్మికులకు ఇవ్వాల్సిన వాటిని ఇవ్వకుండా అధికారులు కాజేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బట్టు కొండయ్య, మంజుల, శాంతమ్మ ,సత్యమ్మ, బాల నరసింహ ,రాజలింగం, శంకర్ యాదమ్మ, కార్మికులు పాల్గొన్నారు.



చంద్రయ్య మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల లక్ష్మి గార్డెన్ (ఫంక్షన్ హాల్) యాజమాని,నవ యువ రైతు క్లబ్ మాజీ అధ్యక్షులు కుక్కల చంద్రయ్య (70) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య తీవ్ర సంతాపం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.చంద్రయ్య ఎక్కువ చదువక పోయినా, పిల్లలకు మంచి విద్యను అందించారని, భూమి తన అన్నలు అమ్ముకున్నా, ఎన్ని అవాంతరాలు వచ్చినా భూమి అమ్మ లేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు క్లబ్ సభ్యులు పోకల రమేష్,బోడ ఊశయ్య,దేశపాక ఇస్తారి, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను,పాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో మంచినీటి సరఫరాలో లోటు లేకుండా చూడాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామాల్లో మంచినీటి సరఫరాలో లోటు లేకుండా చూడాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సహాయకులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.శిక్షణలో నేర్చుకున్న చేతి పంపుల నిర్వహణ, మరమ్మతుల అనుభవాన్ని గ్రామాల్లో ఉపయోగించాలన్నారు.ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న సహాయకులందరికి ఏఈఈ శ్రీనివాస్‌తో కలిసి సర్టిఫికెట్లు అందచేశారు.ఈ కార్యక్రమంలో 29 గ్రామాల మంచినీటి సహాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలి

నవతెలంగాణ-నాగారం

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని పస్తాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంపిసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీసీఎస్ సెంటర్ నిర్వాహకులు కడారి వీరస్వామి సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన మారయ్యను శుక్రవారం నాగారం మండల పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ఎంపీడీవో మారయ్య మాట్లాడుతూ తనతోటి పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు తనను సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కొమ్ము అరుణ్,సతీష్,అంబేద్కర్,కంప్యూటర్ ఆపరేటర్ సురేష్ పాల్గొన్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని తహసీల్దార్ బండ కవిత కోరారు మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో రైతు సేవ సహకార సంఘం గడ్డిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియతమ్ సీఈవో బస్సు సైదులు సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ కమలగ, వైస్‌చైర్మెన్ శానం వీరభద్రయ్య, డైరెక్టర్లు,సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన

నవతెలంగాణ-గరిడేపల్లి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ గరిడేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పోనుగోడు గడ్డిపల్లి రాయనిగూడెం వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదర్శ పాఠశాల కేజీబీవీ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రేఖ నర్సయ్య, రవీందర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని మిని స్టేడియంలో మహిళా ఉత్పత్తిదారుల సంఘం, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రం విధించిన నియమా నిబంధనలో పాటిస్తూ వారికి సహకరించి ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత, ఐకేపీ సీసీ ముత్తయ్య మాజీ ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు చురకంటి చంద్రారెడ్డి బొడ్డుపెల్లి అంజయ్య పన్నాల మల్లారెడ్డి బండపల్లి యాదగిరి, గుగ్గులోతు కృష్ణ,,అప్ప నాయక్, ఇమ్మారెడ్డి లింగారెడ్డి రైతులు సాబాది వెంకట రెడ్డి, తిమ్మారెడ్డి లింగారెడ్డి సాబది ఉపేందర్ రెడ్డి వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

సైదులును ఆర్థికంగా ఆదుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై తీవ్ర గాయాలపాలైన లంజేపల్లి సైదులును ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.మునగాల ఎస్సీ కాలనీ చెందిన సైదులు వారం రోజుల కింద గ్రామ పంచాయతీలో వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రగాయాల పాలైన ఆయన్ను చికిత్స కోసం కుటుంబసభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని నీలాద్రి హాస్పిటల్‌కు తరలించారు.వారం రోజులుగా డాక్టర్లు చికిత్సలు నిర్వహిస్తున్నా పరిస్థితి సీరియస్ గానే వుంది.ఇప్పటికే రూ.5.50లక్షలుఖర్చయ్యాయి.ముందుగా తన ఇంటిని తాకట్టు పెట్టి రూ.2 లక్షల అప్పులు చేసి ఆస్పత్రిలో చేరాడ.ఆస్పత్రిలో మరో రూ.4లక్షలు బకాయి ఉంది.మరికొన్ని రోజులు చికిత్స కోసం డబ్బు అవసరం వుంటుందని వాపోయారు.బాధితునికి తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. ప్రస్తుతం భార్య, ఐదేండ్లలోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సైదులు ప్రాణాన్ని కాపాడేందుకు దాతలు ముందుకు రావాలని కోరుతున్నారు.ఫోన్ పే నెంబర్ 9989592943 సాల వీరబాబు,9391964512 లంజ పల్లి రవి తమ వంతుగా సహాయం అందించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు కోరారు.

బాలింతలకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో రామన్న యువసేన ఆధ్వర్యంలో బాలింతలకు పండ్లు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి రామారావు జన్మదిన వేడుక సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం కొమరబండలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాహుల్, అఖిల,నిలీ, చట్టుభాను, కోసూరు గోపి,దాసరి అఖిల్,సతీష్,శివ,సాగర్,చందు,నాగి,నాని,పాషి,మునీర్, బాబాతదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నుండి అమరావతికి రియల్ ఎస్టేట్ తరలేందుకు సీఎం రేవంత్ రెడ్డి పథకం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ, రైతులను మోసం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, టెస్కాబ్ మాజీ వైస్‌చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆరోపించారు. రాజపేటలో మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్ కూతురి నిశ్చితార్థ వేడుకలకు హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజలపై రైతులపై మహిళలపై కపట ప్రేమలు చూపుతూ ఎన్నికల హామీలు నెరవేర్చకుండా పది నెలలపాటు సమయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వృథా చేశాడని విమర్శించారు. హైడ్రా పేరుతో అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు.బతుకమ్మ చీరల పంపిణీ, ఆడపడుచు వివాహానికి తులం బంగారం, పెన్షన్ పెంపు, రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ రైతుబంధు లాంటి పథకాలు ఏవి అమలు కావడం లేవని కేవలం మాటలకే పరిమితమైనాయని అన్నారు. మరో 22 లక్షల మంది రైతులకు 16 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకుండా కుంటి సాకులు చెబుతూ రైతులను నిండా ముంచాడని ఆరోపించారు.ప్రజల పాలన కాదని ప్రజా వంచన పాలన అన్నారు. సీఎం విధానాల వల్లే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైందన్నారు. తన గురువు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ అమరావతికి రియల్ ఎస్టేట్ వ్యాపారం తరలిపోయే విధంగా రేవంత్‌రెడ్డి విధానాలు ఉన్నాయన్నారు. పది నెలల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈసడించు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేశ్, పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, పీఏసీఎస్ చైర్మెన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, మదర్‌డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్, మండల జనరల్ సెక్రటరీ బోగ హరినాథ్, గుంటి కృష్ణ, గుర్రం నరసింహులు, పల్లె నర్సింలు, బూర్గు నర్సిరెడ్డి, రామిండ్ల నరేందర్, బోనాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ భూసమస్యల పరిష్కారం

- పైలట్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తిరుమలగిరి సాగర్ లో చేపట్టిన భూ సమస్యల పరిష్కారం పైలట్ ప్రాజెక్టు లో చేపట్టిన క్షేత్రస్థాయి పనులన్నింటిని ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు.శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తిరుమలగిరి సాగర్ పైలట్ ప్రాజెక్టు లో పని చేస్తున్న తహసిల్దార్లు, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు..20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో పని చేస్తున్న అందరూ ఉద్యోగులకు ప్రాజెక్టు పనులు పూర్తయిన తర్వాత వారి ఉద్యోగ నిర్వహణలో సంతృప్తి మిగులుతుందని అన్నారు. ఇప్పటివరకు దాదాపు మూడవ వంతు సర్వే పనులు పూర్తయ్యాయని, తక్కిన సర్వే పనులు నూటికి నూరు శాతం ఈనెల 24 వరకు పూర్తి చేయాలని కోరారు. నూరు శాతం సర్వే పనులు పూర్తయిన తర్వాత ఈ నెలాఖరులోపు తహసిల్దార్లు వారికి సంబంధించిన పనిని సైతం పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ,ముఖ్యంగా ఆన్లైన్, ఆఫ్ లైన్ సర్వే నంబర్లు నిర్ధారించడం వంటివి, పట్టాదారు పాసుపుస్తకం, పహానిల అప్డేషన్ వంటి వాటితో సిద్ధంగా ఉండాలన్నారు. అప్పటివరకు సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు తిరుమలగిరి సాగర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రెవెన్యూ అటవీ భూములకు సరిహద్దులను నిర్ధారించాలని, క్షేత్రస్థాయిలో పనులన్నింటిని ఈనెల 30 నాటికి పూర్తి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఈ మండలంలో భూములకు సంబంధించిన విషయాలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా రికార్డులు ఉండాలని, ఫిర్యాదులు వచ్చిన సమాధానం ఇచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉండాల్సిందిగా ఆయన సూచించారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డి ఎఫ్ ఓ రాజశేఖర్, ఆర్డిఓ సుబ్రమణ్యం సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బస్సులు ఆపాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పాఠశాలలో కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ డిఎం కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ నాయక్ కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేలాది మంది విద్యార్థులు మారు మూల గ్రామాల నుండి వచ్చి చదువుతున్నారని తెలిపారు. సమయానికి స్కూల్, కళాశాలలకు వచ్చి పోవడానికి వెళ్ళే సమయానికి బస్ డ్రైవర్ లు బస్ అపకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మండలంలోని అవంతీపురం బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు కళాశాలకు రావాలంటే బస్ డ్రైవర్ లు బస్సులు అపట్లేదని, తక్షణమే బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, సూర్య, అఖిల్, కిరణ్, న్యూమాన్, నగేష్, ఉపేందర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెరువులను నింపడం పట్ల హర్షం

నవతెలంగాణ-చిట్యాల

పిల్లాయిపల్లి కాలువ ద్వారా మండలంలోని పెద్ద కాపర్తి తోపాటు ఆరెగూడెం మీదుగా చిన్న కాపర్తి (కోమటి కుంట) చెరువులను నీటితో నింపడం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య హర్షం వ్యక్తం చేశారు.చిన్నకాపర్తి లో నీటితో అలుగు పోస్తున్న కోమటి కుంట చెరువును శుక్రవారం నాడు వారు రైతులతో కలిసి వెళ్లి పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల,ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా వివిధ రాజకీయ పార్టీల, ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో పిలాయిపల్లి కాలువ ద్వారా మండలంలోని వెలిమినేడు, పెద్ద కాపర్తి, ఆరెగూడెం, చిన్న కాపర్తి, ఉరుమడ్ల గ్రామాలలో చెరువులు, కుంటలు నిండాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), రైతు సంఘం నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, రుద్రారపు పార్వతమ్మ, వీరమళ్ళ చంద్రయ్య, బొడ్డు నర్సింహా,దేశపాక సైదులు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలు ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని ఏపి లింగోటం, నార్కట్‌పల్లి పట్టణం, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సుధాకర్, నాయకులు దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య రేగట్టే నర్సిరెడ్డి ఐత రాజు యాదయ్య ఆయా గ్రామాల , రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాన్ని సందర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

సీపీఐ(ఎం) చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వడ్ల మార్కెట్ ను సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. అధికారులు రైతుల వడ్లు కొనుగోలు చేయకపోవడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నార్ను,వడ్లు తడిసి మొలకెత్తుతున్నాయి.రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.20,25 రోజుల నుంచి రైతులు కల్లాలలో వడ్లు పోసుకొని ఉన్న నేటికి కూడా ఐకేపీకేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించలేదని తెలిపారు.ఐకేపీ కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు రైస్ మిల్లులకు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని దుయ్యబెట్టారు.వెంటనే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అన్ని వడ్లకు క్వింటాల్‌కురూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి, పార్టీ మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ మాట్లాడారు.పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి నర్సింహారెడ్డి,చీమకండ్ల బుచ్చయ్య, తిగుల్ల మల్లయ్య,ఎస్‌కె.ఇబ్రహీం, ఘర్ష బుచ్చయ్య, ఘర్ష లింగస్వామి, నత్తి నరేష్,బక్క యాదయ్య,చెమకండ్లరామచంద్రం, చాపల యాదయ్య, చాపలస్వామి, బోయిని పర్వతాలు, చెక్క ముత్యాలు,నత్తి బుచ్చయ్య ,రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురుకుల హాస్టల్‌లకు సొంత భవనాలు నిర్మించాలని అద్దె భవనంలో నడపడం వల్ల యజమానులకు కిరాయి చెల్లించకపోవడంతో వాళ్లు వచ్చి హాస్టల్‌లను ఖాళీ చేయించి పిల్లలను బయటకు పంపి గేట్లకు తాళాలు వేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనివలన చదువుకునే పిల్లల మనోభావాలు దెబ్బతింటాయని అట్లాగే పిల్లలకు కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని గత ఆరు ఏళ్ల నుంచి ఇప్పటివరకు మెస్ చార్జీలు పెంచలేదని పాత మెనునే అమలవుతుందని ఇప్పుడు పెరిగిన సరుకుల ధరలకు అనుకూలంగా ప్రతి పిల్లవాడికి రూ. 2500 మిస్ చార్జీ ఇవ్వాలని కోరారు. మెస్ చార్జీలు సరిపోక కుళ్లిపోయిన కూరగాయలు, పప్పులు, నాసిరకమైన నీళ్ల చారు పిల్లలకు పెట్టడం వలన వాళ్ళ ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు గురుకులాల్లో చదువుకునేది ఎక్కువమంది పిల్లలు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీల విద్యార్థులేనని వాళ్ల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తక్షణమే ప్రభుత్వం చొరవతీసుకొని సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.